


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 121 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుదవారం 11-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## 'కమీషన్ల కక్కుర్తితో ప్రాజెక్ట్‌ను నాశనం చేస్తున్నారు'

### లోపభూయిష్టంగా పోలవరం నిర్మాణం

అంతర్జాతీయ నిపుణుల పరిశీలనలో బయటపడ్డ డొల్లతనం

చంద్రబాబు అవినీతికి పరాకాష్టగా నాసిరకం పనులు

నిపుణుల హెచ్చరికలను పట్టించుకోకపోతే ం పోలవరం ప్రాజెక్టే ప్రశ్నార్థకం

డయాఫ్రం వాల్ డిజైన్లను మార్చేశారు




రాజమహేంద్రవరం: కమీషన్ల కక్కుర్తితో పోలవరం ప్రాజెక్ట్‌ను సీఎం చంద్రబాబు మిగతా 2లో

## జగన్ డైరెక్షన్స్‌తోనే ఇలా మాట్లాడుతున్నారు

### అమరావతికి సీఆర్డీఏ రూ.64వేల కోట్లు కేటాయించింది

అమరావతిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని మంత్రి నారాయణ ఆరోపించారు.

కావాలనే అమరావతికి నష్టం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.



నెల్లూరు: అమరావతిపై మిగతా 2లో

## 'నేను కమిషన్ దగ్గరకు దోషిగా వెళ్లలేదు.. సాక్షిగా వెళ్లాను'



- తానే కాళేశ్వరం కమిషన్ ముందుకు దోషిగా వెళ్లలేదని, సాక్షిగా మాత్రమే వెళ్లానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.
- ఆ సమయంలో తాను ఆర్థిక మంత్రిగా ఉండటంతో తప్పకుండా విచారణకు హాజరుకావాలని పిలిస్తే కమిషన్ ముందుకు సాక్షిగా వెళ్లానన్నారు.
- బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈటల.

## మహిళలకు రూ. 2,500 ఇచ్చే వరకు పోరాటం చేస్తాం

రాజన్న కోడెల మరణాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ జిల్లాలో సోమవారం ఇందల్వాయి రామాలయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.



నిజామాబాద్ జిల్లాలో సోమవారం ఇందల్వాయి రామాలయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు మిగతా 2లో

సీఎం రేవంత్‌తో కలిసి నలుగురు రెడ్డి మంత్రులు. వెలమ, బ్రాహ్మణ, కమ్మ వర్గాల నుంచి ఒక్కొక్కరు

మలి విస్తరణలోనూ బీసీ, ఎస్టీలకు అవకాశం...

చీఫ్ విప్ పదవి రెడ్డి సామాజికవర్గానికే

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సామాజిక న్యాయానికే పెద్దపీట వేసింది.

ఇప్పటికే ఉన్న కేబినెట్ కూర్పును బేరీజు వేసుకొని మరీ సామాజిక న్యాయం కల్పించామనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లేలా మంత్రులను ఎంపిక చేసింది.

ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ నాయకుడికి మాత్రమే విస్తరణలో అవకాశం కల్పించింది.

విస్తరణకు ముందు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్న 12 మంది మంత్రుల్లో (ముఖ్యమంత్రితో సహా) నలుగురు రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, కమ్మ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఏడుగురు అగ్రవర్ణాలకు చెందిన మంత్రులున్నారు.

వీరితోపాటు ఇద్దరు బీసీ, ఇద్దరు ఎస్సీ, ఒక ఎస్టీ సామాజిక వర్గాలకు ం చెందిన వారు కేబినెట్‌లో ఉన్నారు.

ఈ నేపథ్యంలో మరో ముగ్గురు బీసీ, ఎస్సీ నేతలకు కేబినెట్‌లో అవకాశం కల్పించింది.

దీంతో ప్రస్తుతం కేబినెట్‌లోని 15 మంది సభ్యు ల్లో అగ్రవర్ణాల కంటే అధికంగా 8 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకు స్థానం కల్పించినట్టయ్యింది.

## సామాజిక న్యాయానికే పెద్దపీట

### ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ సామాజిక వర్గ నేతకు కేబినెట్ విస్తరణలో చోటు

### తాజా విస్తరణతో ఎనిమిదికి చేరనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మంత్రుల సంఖ్య

### కేబినెట్‌లో సగానికి పైగా బడుగు, బలహీనవర్గాల నేతలు



హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సామాజిక న్యాయానికే పెద్దపీట వేసింది. ఇప్పటికే ఉన్న కేబినెట్ కూర్పును బేరీజు వేసుకొని మరీ సామాజిక న్యాయం కల్పించామనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లేలా మంత్రులను

మిగతా 2లో

## భారతీయ రైల్వే అభద్రత, గందరగోళానికి చిహ్నంగా మారింది




- ఉదయం ముంబ్రా నుంచి ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ కు వేగంగా వెళ్తున్న ముంబై సబర్బన్ రైలు నుండి కనీసం 10 నుంచి 12 మంది ప్రయాణికులు పడిపోయారు.
- లోకల్ రైలు సబర్బన్ కారిడార్ వెంట వేగంగా వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

## గ్రెటా థన్‌బర్గ్‌కు ఘోర అవమానం.. గాజా దారిలో ఇజ్రాయెల్ అడ్డగింత

యుద్ధంతో మరుభూమిగా మారుతున్న గాజాపై ఇజ్రాయెల్ మరోమారు తన ప్రతాపాన్ని చూపింది.

గాజా: యుద్ధంతో మరుభూమిగా మారుతున్న గాజాపై ఇజ్రాయెల్ మరోమారు తన ప్రతాపాన్ని చూపింది. స్వీడిష్ పర్యావరణ కార్యకర్త, ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్ పేరుతో ఉద్యమాన్ని ఉద్యమాన్ని నడుపుతున్న మిగతా 2లో



## 'డెమొక్రాట్లకు నిధులిస్తే బాగోదు'

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ మధ్య అంతకంతకూ వైరం తీవ్రస్థాయికి చేరుతోంది.

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ మధ్య అంతకంతకూ వైరం తీవ్రస్థాయికి చేరుతోంది. అగ్రరాజ్యం అమెరికాలో వివాదాస్పద బడ్జెట్ బిల్లుకు ఓటు వేసే రిపబ్లికన్లపై చర్యలు తీసుకోవాలని టెక్ బిలియనీర్ ప్రయత్నిస్తే తీవ్రమైన పరిణామాలు మిగతా 2లో



## ఆ వ్యాఖ్యలకు జగన్, భారతిరెడ్డి బాధ్యత వహించాలి



- రాజధానికి 30వేల ఎకరాలను కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్.. వైకాపా అధికారంలోకి వచ్చాక అమరావతిపై దుష్ప్రచారం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.
- రాజధానికి తమ విలువైన భూములు త్యాగం చేసిన రైతుల కుటుంబాలను, మహిళలను కించపరిచేలా మాట్లాడటం శోచనీయమని అన్నారు.

పది, ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రదానం చేశారు

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం పార్వతీపురం పట్టణంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది

దీనికి హాజరైన మంత్రి లోకేశ్‌కు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యా రాణి, ప్రభుత్వ విప్ జగదీశ్వరి, పార్వతీపురం, పాలకొండ ఎమ్మెల్యేలు విజయచంద్ర, జయకృష్ణ స్వాగతం పలికారు.

అవార్డుల ప్రదానోత్సవం అనంతరం షైనింగ్ స్టార్స్ పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు.

వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఎస్జీటీ ఉపాధ్యాయులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఉపాధ్యాయుల కోసం కూటమి ప్రభుత్వం ఎంతో చేసిందని మంత్రి నారాలోకేశ్ తెలిపారు.

## రాష్ట్రంలో ఉన్మాదులు, సైకోలకు తావులేదు

### షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవానికి మంత్రి లోకేశ్

### మునుపెన్నడూ లేని విధంగా పదోన్నతులు కల్పించాం

పార్వతీపురం : పది, ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రదానం చేశారు.పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం పార్వతీపురం పట్టణంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం మిగతా 2లో



## 'నువ్వా విలువల గురించి మాట్లాడేది'



- హోంమంత్రి అనితపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైరయ్యారు
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతికి విలువలు నేర్పాల్సిన అవసరం లేదని,ఆ స్థాయి హోం మంత్రి అనితకు లేదని వ్యాఖ్యానించారు.

# గ్రెటా థన్‌బర్గ్‌కు ఘోర అవమానం.. గాజా దారిలో ఇజ్రాయెల్ అడ్డగింత

గ్రెటా థన్‌బర్గ్‌తో పాటు పలువురిని గాజా స్ట్రిప్‌కు తీసుకువెళుతున్న మానవతా నౌక(హ్యూమానిటేరియన్ షిప్)ను ఇజ్రాయెల్ కమాండోలు అడ్డుకున్నారు. ఈ నౌకలో పాలస్తీనా అనుకూల ఫ్రీడమ్ ఫ్లోటిల్లా కూటమి (ఎఫ్ఎఫ్‌సీ)కి చెందిన కార్యకర్తలలో పాటు యూరోపియన్ పార్లమెంట్ (ఎంఈపీ) సభ్యురాలు రిమా హసన్ కూడా ఉన్నారు. తాజాగా లైఫ్ జాకెట్లు ధరించి, చేతులు పైకెత్తి కూర్చున్న కొందరి ఫోటోను ఇజ్రాయెట్ పోస్ట్ చేసింది. ఫ్రీడమ్ ఫ్లోటిల్లా సిబ్బందిని ఇజ్రాయెల్ సైన్యం అంతర్జాతీయ జలాల్లో తెల్లవారుజామున అరెస్టు చేసిందని ఇజ్రాయెల్ పేర్కొంది. మానవతావాద సమూహాల కూటమి(ఎఫ్ఎఫ్‌సీ)టెలిగ్రామ్ యాప్‌లో మాడ్లీన్‌తో సంబంధం కోల్పోయామని, ప్రయాణికులను ఇజ్రాయెల్ దళాలు కిడ్నాప్ చేశాయని పేర్కొంది. సిసిలీ నుంచి బయలుదేరిన ఈ నౌక ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముందు నుంచి గాజాపై ఇజ్రాయెల్ నావికా దిగ్బంధనను సవాలు చేస్తూ వస్తోంది. అలాగే బాధితులకు సహాయం అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని ఎఫ్ఎఫ్‌సీ తెలిపింది. తాజాగా ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నౌకను సెలబ్రిటీల సెల్ఫీ నౌకగా పేర్కొంది. అది ఇజ్రాయెల్ తీరానికి సురక్షితంగా చేరుకుంటుందని, ఓడలో ప్రయాణిస్తున్న కార్యకర్తలు ప్రచారం పొందడానికి, మీడియాను రెచ్చగొట్టడానికి ప్రయత్నించారని ఆరోపించింది.గడచిన రెండు వారాల్లో 1,200కు పైగా సహాయ ట్రక్కులు ఇజ్రాయెల్ నుండి గాజాలోకి ప్రవేశించాయని, గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ గాజాలోని పౌరులకు దాదాపు 11 మిలియన్ల ఆహారాన్ని పంపిణీ చేసిందని ఇజ్రాయెల్ ఒక పోస్టులో పేర్కొంది. మాడ్లీన్ గాజాకు చేరుకోకుండా, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఆదేశించిన దరిమిలా ఈ ఓడను ఇజ్రాయెల్ సైన్యం అడ్డుకుంది. గాజాలోని హమాస్ ఉగ్రవాదులకు ఆయుధాలు చేరకుండా నిరోధించడానికే ఇటువంటి చర్యలు చేపడుతున్నామని ఇజ్రాయెల్ పేర్కొంది.

# 'డెమోక్రాట్లకు నిధులిస్తే బాగోదు'

ఎదుర్కోవాల్సి ఉంటుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన మాజీ సలహాదారు ఎలాన్ మస్క్‌ను హెచ్చరించారు. వ్యయ బిల్లుపై మస్క్ విమర్శల అనంతరం అధ్యక్షుడు ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య స్నేహం చెడింది. ఈ నేపథ్యంలో ఈ బిల్లుకు అండగా నిలుస్తున్న రిపబ్లికన్లను మస్క్ టార్గెట్ చేస్తున్నారనే వార్తలు ట్రంప్‌ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. దీంతో ట్రంప్ బహిరంగంగా మస్క్‌కు హెచ్చరించారు. ట్రంప్ తీసుకువస్తున్న బడ్జెట్ బిల్లును వ్యతిరేకిస్తున్న కొంతమంది డెమోక్రాట్ ఎంపీలు తమకు భారీగా నిధులు సమకూర్చాలని ఎలాన్ మస్క్‌ను కోరారు. దీనికి మస్క్ సమ్మతించారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో డెమోక్రాట్లకు నిధులు ఇస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఎలాన్ మస్క్‌ను ట్రంప్ హెచ్చరించారు.ప్రపంచంలో అత్యంత శక్తివంతుడైన డొనాల్డ్ ట్రంప్, అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ మధ్య జరుగుతున్న వివాదం తారాస్థాయికి చేరింది. ఎలాన్ మస్క్‌తో సంబంధాన్ని సరిదిద్దుకోవాలనే ఆసక్తి తనకు లేదని, ఆయనతో మాట్లాడే ఉద్దేశ్యం కూడా తనకు తనకు లేదని ట్రంప్ స్పష్టం చేశారు. ట్రంప్ తన రెండవ పదవీకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లుపై మస్క్ తీవ్ర విమర్శలు చేసిన దరిమిలా వారి మధ్య సంబంధం తెగిపోయింది.

# 'నేను కమిషన్ దగ్గరకు దోషిగా వెళ్లలేదు.. సాక్షిగా వెళ్లాను'

హైదరాబాద్: తానే కాళేశ్వరం కమిషన్ ముందుకు దోషిగా వెళ్లలేదని, సాక్షిగా మాత్రమే వెళ్లానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఆ సమయంలో తాను ఆర్థిక మంత్రిగా ఉండటంతో తప్పకుండా విచారణకు హాజరుకావాలని పిలిస్తే కమిషన్ ముందుకు సాక్షిగా వెళ్లానన్నారు. బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈటల. ఈ సందర్భంగా మాట్లాడుతూ..'నన్ను కమిషన్ పిలిచింది.. కమిషన్ కూడా సాక్షిగా రమ్మని పిలిచింది తప్ప దోషిగా పిలవలేదు. నేను తప్పకుండా వస్తాను. మా పార్టీ ,కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాది. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ. సొంత మంత్రులే జైలుకు పోయారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు.. ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. నీకు నీతి నిజాయితీ ఉంటే కమిషన్ రిపోర్ట్ ను బయట పెట్టండి, మీకు చేతకాకపోతే సిబిఐ కి అప్పగించండి దోషులకు శిక్ష పడేలా చేస్తాము. ఇప్పుడున్న కమిషన్‌ను ఆరుసార్లు పొడిగించారు... దోషులను బయట పెట్టకపోతే నీకు శిక్ష తప్పదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు మన మీద మాటల దాడి చేస్తారు. ఈ ఆరోపణలను, దాడులను తిప్పి కొట్టే సత్తా బీజేపీ కార్యకర్తలకు ఉండాలి' అని ఈటల పేర్కొన్నారు.

# భారతీయ రైల్వే అభద్రత, గందరగోళానికి చిహ్నంగా మారింది

ఉదయం ముంబ్రా నుంచి ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ కు వేగంగా వెళ్తున్న ముంబై సబర్బన్ రైలు నుండి కనీసం 10 నుంచి 12 మంది ప్రయాణికులు పడిపోయారు.లోకల్ రైలు సబర్బన్ కారిడార్ వెంట వేగంగా వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఇందులో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరో ఏడుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. కాగా ఈ ఘటనపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. ఎక్స్ లో సంచలన ట్వీట్ చేశారు. రాహుల్ తన ట్వీట్‌లో " మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తవ్వడంపై ఉత్సవం జరుపుకుంటుండగా.. ముంబై నుంచి వస్తున్న విషాద వార్తలలో దేశ వాస్తవికత ప్రతిబింబిస్తుంది. రైలు నుంచి పడి అనేక మంది మరణించారు.భారతీయ రైల్వేలు కోట్లాది మంది జీవితాలకు వెన్నెముక, కానీ నేడు అది అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారింది. మోడీ ప్రభుత్వానికి 11 సంవత్సరాలుగా జవాబుదారీతనం లేదు. మార్పు లేదు. కేవలం ప్రచారం మాత్రమే ఉంది. మోడీ ప్రభుత్వం 2025 గురించి మాట్లాడటం మానేసి.. 2047 కలలను అమ్ముకుంటోంది. దేశం నేడు ఏమి ఎదుర్కొంటుందో ఎవరు చూస్తారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అలాగే రైలు పట్టాలపై పడి ప్రాణాలు కోల్పోయిన వారి మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు రాహుల్ గాంధీ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# నువ్వా విలువల గురించి మాట్లాడేది'..

విశాఖ : హోంమంత్రి అనితపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైరయ్యారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతికి విలువలు నేర్పాల్సిన అవసరం లేదని,ఆ స్థాయి హోం మంత్రి అనితకు లేదని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి. మహిళలపై జరుగుతున్న దాడులకు హోం మంత్రి నుంచి స్పందన లేదు. ఇవన్నీ పట్టించుకోకుండా హోం మంత్రి మాపై విమర్శలు చేస్తున్నారు. సాక్షి డిబేట్‌లో ఓ జర్నలిస్ట్ మాట్లాడిన మాటల్ని పట్టుకొని రాజకీయం చేస్తున్నారు. ఆ మాటలు మాట్లాడిన వెంటనే ఆ వ్యాఖ్యలను సాక్షి టీవీ ఖండించింది. జర్నలిస్ట్ కృష్ణంరాజు వ్యాఖ్యలను మా పార్టీ ఎంత మాత్రం సమర్ధించదు.బుక్ రాజ్యాంగం అమలుపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. మహిళల మాన ప్రాణాలు రక్షించడంలో ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. వైఎస్ భారతికి విలువలు నేర్పాల్సిన అవసరం లేదు. ఆ స్థాయి హోం మంత్రి అనితకు లేదు. దళిత బాలికను అత్యాచారం చేస్తే హోం మంత్రి అనిత ఏం చేశారు..? కనీసం స్పందించారా..? ఈ కుటుంబాలను ప్రభుత్వం ఓదార్చిందా..?. విలువలు నేర్పించే అర్హత హోం మంత్రి అనితకు ఉందా..? డైవర్షన్ పాలిటిక్స్ చేయడం మాత్రమే కూటమి ప్రభుత్వ పెద్దలకు తెలుసు. మహిళలకు రక్షణ కల్పించలేని చేతకాని ప్రభుత్వం ఇది. హోం మంత్రి సొంత ఇలాకాలో గంజాయి రవాణా జరుగుతుంది. ఇలాంటి వాటిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు' అని మండిపడ్డారు.

## ఆ వ్యాఖ్యలకు జగన్, భారతిరెడ్డి బాధ్యత వహించాలి

రాజమహేంద్రవరం: రాజధానికి 30వేల ఎకరాలను కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్.. వైకాపా అధికారంలోకి వచ్చాక అమరావతిపై దుష్ప్రచారం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.రాజధానికి తమ విలువైన భూములు త్యాగం చేసిన రైతుల కుటుంబాలను, మహిళలను కించపరిచేలా మాట్లాడటం శోచనీయమని అన్నారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు."సాక్షి డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు వ్యాఖ్యలకు వంతపాడిన కొమ్మినేని శ్రీనివాస్ కూడా శిక్షార్హులు. మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన సాక్షి ఛానల్, వ్యక్తుల మీద కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళలు సిగ్గుతో తలదించుకునేలా సాక్షి మీడియాలో వార్తలు ప్రసారం చేస్తున్నారు. కొమ్మినేని శ్రీనివాసరావును మేం జర్నలిస్టుగా పరిగణించం. ఇంత జరిగినా జగన్, భారతిరెడ్డి కనీసం క్షమాపణ చెప్పకపోవడం దారుణం. జగన్, భారతిరెడ్డి దీనికి బాధ్యత వహించాలి. ప్రజలు వీరిద్దరిని క్షమించరు"అని మంత్రి నిమ్మల అన్నారు.తూర్పు గోదావరి జిల్లాలో పది, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాజమహేంద్రవరంలో షైనింగ్ స్టార్ అవార్డులు ప్రదానం చేశారు. ఇంఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కందుల దుర్గేశ్ విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15వేల చొప్పున తల్లికి వందనం అందిస్తామని చెప్పారు. గతంలో ఏపీలో ఇంజినీరింగ్ కాలేజీలు తక్కువగా ఉంటే ఒకే ఏడాదిలో 300 ఇంజినీరింగ్ కాలేజీలను చంద్రబాబు ప్రారంభించారని గుర్తు చేశారు.

# సామాజిక న్యాయానికే పెద్దపీట

ఎంపిక చేసింది. ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ నాయకుడికి మాత్రమే విస్తరణలో అవకాశం కల్పించింది. విస్తరణకు ముందు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్న 12 మంది మంత్రుల్లో (ముఖ్యమంత్రితో సహా) నలుగురు రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, కమ్మ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఏడుగురు అగ్రవర్ణాలకు చెందిన మంత్రులున్నారు. ఈ నేపథ్యంలో మరో ముగ్గురు బీసీ, ఎస్సీ నేతలకు కేబినెట్‌లో అవకాశం కల్పించింది. దీంతో ప్రస్తుతం కేబినెట్‌లోని 15 మంది సభ్య ల్లో అగ్రవర్ణాల కంటే అధికంగా 8 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకు స్థానం కల్పించినట్టయ్యింది. ఓసీ నేతలను ఏడుగురికి మాత్రమే పరిమితం చేసింది. కేబినెట్‌లో ఓసీల కంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులను ఎక్కువ మందికి అవకాశం కల్పించడం ద్వారా సగానికిపైగా ఆయా సామాజిక వర్గాలకు చెందిన నేతలుండేలా జాగ్రత్త తీసుకుందని స్పష్టమవుతోంది. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలతో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, వాకిట శ్రీహరి, సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్క, ఉత్తమ్, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఇందుకోసం రెడ్డి సామాజిక వర్గాల నేతల్లో మంత్రి పదవులు చేపట్టేందుకు అర్హులైన సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, వెలమ వర్గానికి చెందిన ప్రేమ్‌సాగర్‌రావు లాంటి నేతలను కూడా పట్టించుకోలేదు. ఇదే క్రమంలో సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్, ప్రేమ్‌సాగర్‌రావుకు అవకాశం ఇవ్వాలన్న డిప్యూటీ సీఎం భట్టిల విజ్ఞప్తులు, మంత్రి పదవి ఇస్తామని అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజగోపాల్‌రెడ్డికి ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ అధిష్టానం పక్కన పెట్టడం గమనార్హం.

కీలక పదవులూ వారికే

మంత్రివర్గం సంగతి అటుంచితే.. అసెంబ్లీలో మిగిలిన పదవుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకే ప్రాధాన్యం లభించింది. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ (ఎస్సీ) ఉండగా ఎస్టీ (లంబాడా) వర్గానికి చెందిన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం కల్పించనుంది. ప్రస్తుతం విప్‌గా ఉన్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (ఎస్సీ)కి మంత్రివర్గంలో అవకాశం కల్పించగా, మిగిలిన ఇద్దరు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్యలు బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే. ఈ నేపథ్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్థానంలో ఖాళీ అయిన విప్‌తోపాటు చీఫ్ విప్ పదవులు మాత్రమే అగ్రవర్ణాలకు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.లేదంటే అడ్లూరి లక్ష్మణ్ స్థానాన్ని మరోమారు ఎస్సీ నేతతో భర్తీ చేస్తే..ఒక్క చీఫ్ విప్ మాత్రమే రెడ్డి సామాజికవర్గానికి వస్తుంది. ఈ పదవిని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డిలలో ఒకరిని వరించే అవకాశాలున్నాయి. స్థానిక ఎన్నికల అనంతరం మరోమారు కేబినెట్ విస్తరణ ఉంటుందనే వార్తలు కూడా వస్తున్నాయి. ఆదివారం జరిగిన విస్తరణ అనంతరం కేబినెట్‌లో నియమించుకునేందుకు వీలున్న మూడు స్థానాలను అప్పుడు భర్తీ చేయొచ్చు.అప్పుడు కూడా కేవలం ఒక్కటి మాత్రమే అగ్రవర్ణాలకు వస్తుందని, ఒకటి బీసీ, మరోటి ఎస్టీ లేదా మైనార్టీ సామాజికవర్గాలకు కేటాయిస్తారనే చర్చ జరుగుతోంది. మొత్తం మీద తాజా విస్తరణ తరహాలోనే భవిష్యత్‌లో జరిగే విస్తరణలోనూ అగ్రవర్ణాలతో పోలిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నేతలకే ప్రాధాన్యం ఇవ్వాలని, అగ్రవర్ణాలకు ఇతర పదవులు కేటాయించాలనే యోచనలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉన్నట్టు అర్థమవుతోంది. ఎస్సీ మాల సామాజిక వర్గం నుంచి వివేక్.. మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు అవకాశం లభించింది. బీసీ ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరికి అవకాశం దక్కింది. ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ఎవరికి ఏ శాఖ?

కొత్త మంత్రులకు ఏ శాఖలు అప్పగిస్తారనే దానిపై చర్చ నడుస్తుంది. ఇవాళ సాయంత్రానికి మంత్రులకు శాఖలు కేటాయించే అవకాశం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర హోం, మున్సిపల్, విద్య, సంక్షేమ శాఖలు ఉండగా.. ఆ శాఖలే కొత్త మంత్రులకు కేటాయించనున్నారు.

వివేక్ రాజకీయ ప్రస్థానం

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం వెంకటస్వామి తనయుడైన వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీగా రాజకీయ జీవితం ప్రారంభించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో పనిచేసి, తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. చెన్నూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఎట్టకేలకు మంత్రి పదవి సాధించారు. ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఒక దశలో ఆయనకు పదవి వస్తుందా, రాదా? అనే ఊహాగానాలు వచ్చాయి.అధిష్టానం తొలి విడతలోనే పదవీ ఇస్తున్నట్లుగా ఒకింత ప్రచారం జరిగినా సమీకరణల నేపథ్యంలో సాధ్యం కాలేదు.

# రాష్ట్రంలో ఉన్మాదులు, సైకోలకు తావులేదు

జరిగింది. దీనికి హాజరైన మంత్రి లోకేశ్‌కు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యా రాణి, ప్రభుత్వ విప్ జగదీశ్వరి, పార్వతీపురం, పాలకొండ ఎమ్మెల్యేలు విజయచంద్ర, జయకృష్ణ స్వాగతం పలికారు. అవార్డుల ప్రదానోత్సవం అనంతరం షైనింగ్ స్టార్స్ పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు.అనంతరం ఉపాధ్యాయ సంఘాల నేతలు మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. ఎస్జీటీ ఉపాధ్యాయ బదిలీల విషయంలో మాన్యువల్ విధానాన్ని కూడా అమలు చేయాలని కోరారు. వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఎస్జీటీ ఉపాధ్యాయులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయుల కోసం కూటమి ప్రభుత్వం ఎంతో చేసిందని మంత్రి నారాలోకేశ్ తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా పదోన్నతులు కల్పించామని, స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు పారదర్శకంగా చేపట్టామని అన్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయ బదిలీల్లో మాన్యువల్ విధానం చట్టవిరుద్ధమని, ప్రభుత్వ విధానాన్ని ఉపాధ్యాయులు అర్థం చేసుకొని సహకరించాలని కోరారు.అనంతపురం రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దుండగులు రాక్షస ప్రవృత్తితో మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టడం తనను షాక్‌కు గురిచేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉన్మాదులు, సైకోలకు తావులేదని, ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షిస్తామని మంత్రి స్పష్టం చేశారు. హత్యకు గురైన సోదరి కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.కాగా అనంతపురం నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థిని దారుణ హత్యకు గురైంది. స్థానిక రామకృష్ణ కాలనీకి చెందిన లక్ష్మీపతి కుమార్తె తన్మయి(19) నగరంలోని వివేకానంద కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదివింది. సెలవులు కావడంతో ఇంటి వద్దే ఉంటోంది. ఈ నెల 3వ తేదీ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. తల్లిదండ్రులు పరిసర ప్రాంతాల్లో గాలించినా జాడ తెలియలేదు. దీంతో మరుసటి రోజు (బుధవారం) వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 7న కూడేరు మండలం గొట్కూరు సమీపంలో అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారి పక్కన గుర్తుతెలియని శవం ఉందని పశువుల కాపరులు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. తన్మయి తల్లిదండ్రులు.. అక్కడికి చేరుకుని, మృతదేహం తమ కుమార్తెదేనని గుర్తించారు. కాగా యాసిడ్ వంటి ప్రమాదకర ద్రావణాన్ని ఆమెపై పోసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. గుర్తించలేని విధంగా ముఖం పూర్తిగా కాలి, ఉబ్బిపోయి ఉండడంతోపాటు శరీరంపై కాలిన గుర్తులతోపాటు పలు చోట్ల బొబ్బలు ఉన్నాయి. దీంతో ఆమెను ఉద్దేశ పూర్వకంగానే దారుణంగా హింసించి చంపి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. తమ కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని, బాలు అనే యువకుడు గతంలో వేధించాడని తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. తన్మయి రాయదుర్గానికి చెందిన బాలు, అనంతపురం ఐదో రోడ్డులో ఉంటున్న నరేశ్, ఫెర్రర్‌నగర్‌కు దినేశ్‌తో స్నేహంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు నరేశ్, బాలు అనే యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దినేశ్ కోసం గాలిస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజీలు, ఫోన్ కాల్ లిస్ట్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రభుత్వం విద్వేషంతో ఆలోచన చేయకూడదని తెలిపారు. తమకు న్యాయం మీద నమ్మకం ఉన్నదని, అంతిమంగా న్యాయం గెలుస్తుందని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యే ముందు హైదరాబాద్ కోకాపేట్‌లోని తన నివాసం వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'మొన్ననే కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కల్పతరువు అని స్పష్టంగా రాష్ట్ర ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చాం. రాజకీయ దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ కమిషన్ ఏర్పాటుచేసినా, న్యాయ వ్యవస్థ మీద, రాజ్యాంగం మీద పూర్తి గౌరవం, విశ్వాసం ఉన్న పార్టీ బీఆర్ఎస్. ఈరోజు జస్టిస్ ఘోష్ కమిషన్ ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలు వివరించి, అసలు వాస్తవాలను తెలియజేస్తాం. మా దగ్గర ఉన్నటువంటి పూర్తి సమాచారం, అన్ని విషయాలను కమిషన్ దృష్టికి తీసుకెళ్తా.గత కొంతకాలంగా కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలు ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ మీద రాజకీయ కక్షతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.

# మహిళలకు రూ. 2,500 ఇచ్చే వరకు పోరాటం చేస్తాం

కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి మభ్యపెట్టారని మండిపడ్డారు. మహిళలకు 2500 ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఇచ్చిన హామీ ప్రకారం కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా వెంటనే తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వేములవాడ రోజుకొక రాజన్న కోడె మరణిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆలయాలపై ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజన్న కోడెల మరణాలను ఆపడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. ఇక ఇందల్వాయి రామాలయం అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని స్థానికులకు భరోసా కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో అన్ని గ్రామాల్లో చిన్న ఆలయాలను కూడా అభివృద్ధి చేశామని వివరించారు. రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం కేసీఆర్ హయాంలో రూ. 2 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తుకు చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయ ఆలయాలపై, వాటి నిర్వహణ, అభివృద్ధి పై ఎలాంటి శ్రద్ధ తీసుకోవడం లేదని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ ఆలయంలో రోజుకొక్క కోడె మరణిస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.వేములవాడ రాజన్న ఆలయంలో కోడెల మరణాలపై స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయిలోని రామాలయాన్ని సోమవారం సందర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడారు. వేములవాడలో రోజుకొక రాజన్న కోడె మరణిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఆలయాలపై ఏ మాత్రం శ్రద్ధ ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రాజన్న కోడెల మరణాలను ఆపడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందల్వాయి రామాలయం అభివృద్ధికి అవసరం మేర మరిన్ని నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాల్లోనూ చిన్న చిన్న ఆలయాలను కూడా అభివృద్ధి చేశామని కవిత చెప్పుకొచ్చారు. రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 2 వేల కోట్లు ఖర్చు చేశారని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అభివృద్ధి విషయంలో, హామీల విషయంలో కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి మభ్యపెట్టారని కవిత దుయ్యబట్టారు. మహిళలకు రూ. 2500 లు పెన్షన్ ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు. కల్యాణలక్ష్మి లో భాగంగా వెంటనే తులం బంగారం ఇవ్వాలని కూడా ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జగన్ డైరెక్షన్స్‌తోనే ఇలా మాట్లాడుతున్నారు

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని మంత్రి నారాయణ ఆరోపించారు. కావాలనే అమరావతికి నష్టం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రతిరోజూ ఇచ్చే డైరెక్షన్స్‌తోనే కింద ఉండేవారు అమరావతి గురించి దారుణంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. యావత్ దేశం సీనియర్ జర్నలిస్టు కృష్ణంరాజు మాట్లాడిన మాటలను ఖండించాలని అన్నారు మంత్రి నారాయణ.ఎవరు చెప్పారో, ఎవరు చేయిస్తున్నారో అందరిపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని మంత్రి నారాయణ హెచ్చరించారు. జగన్ పార్టీనే క్రిమినల్ మైండ్ పార్టీ అని విమర్శించారు. రాజధాని అమరావతికి 30వేల ఎకరాలు కావాలని గతంలో అన్నారని.. జగన్ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు కావాలని చెప్పారని అదీ చేయలేదని మండిపడ్డారు. అమరావతికి సీఆర్డీఏ రూ.64వేల కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. రూ.54వేల కోట్లతో రాజధాని అమరావతిలో వేగంగా పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. నెల్లూరు నగరంలో మురుగునీటి పారుదల కాలువల్లో పూడికలతీత పనులని మంత్రి నారాయణ పరిశీలించారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో కాల్వల్లో పూడిక తీసిన పాపాన పోలేదని మండిపడ్డారు మంత్రి నారాయణ.ఏపీవ్యాప్తంగా 123 మున్సిపాల్టీల్లో రూ.50కోట్లతో పూడికతీత పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. రూ.13000కోట్లతో ఇంటింటికీ మినరల్ వాటర్ ఇస్తామని చెప్పారు. ఇందులో భాగంగా తాగునీటి నల్లాల ఏర్పాటుకి టెండర్లు పిలువబోతున్నామని అన్నారు. గత జగన్ ప్రభుత్వం ఏపీపై రూ.10లక్షల కోట్ల అప్పులతో పాటు, 85లక్షల టన్నుల చెత్తని మిగిల్చివెళ్లిందని చెప్పారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి చెత్తనంతా తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని అన్నారు. వీఆర్ స్కూల్ తరహాలో మరో నాలుగు స్కూళ్లని ఏర్పాటు చేసేందుకు నాలుగు కంపెనీలు ముందుకు వచ్చాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. సాధికారతకు తమ ప్రభుత్వం 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'మహిళల నేతృత్వంలో అభివృద్ధి'కి ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇచ్చిందన్నారు. సైన్స్, విద్య, క్రీడలు, స్టార్టప్స్, సైనిక దళాలు సహా అన్ని రంగాల్లో నారీమణులు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రస్తావించారు. వాటితో నారీమణులు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. స్వచ్ఛభారత్, జన్‌ధన్ యోజన వంటి కార్యక్రమాలతో మన అడపడుచుల గౌరవం పెంచామని తెలిపారు. పేద గృహిణులకు ఉజ్వల యోజన కింద 10 కోట్లకు పైగా వంట గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, మహిళా వ్యాపారవేత్తలకు ముద్రా రుణాలు అందజేశామని గుర్తుచేశారు.

# 'కమీషన్ల కక్కుర్తితో ప్రాజెక్ట్‌ను నాశనం చేస్తున్నారు'

సర్వనాశనం చేస్తున్నాడని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి మార్గాని భరత్ మండిపడ్డారు. రాజమహేంద్రవరం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జరుగుతున్న అవకతవకలను తాజాగా ప్రాజెక్ట్‌ను పరిశీలించిన అంతర్జాతీయ నిపుణుల కమిటీ తన నివేదికలో బయటపెట్టిందని అన్నారు. సీడబ్ల్యూసీ ఆమోదించిన దానికి భిన్నంగా డయాఫ్రం వాల్ డిజైన్లు, కాంక్రీట్ నాణ్యతలో ప్రమాణాలు లేకపోవడం, లోపభూయిష్టమైన విధానాలతో మొత్తం ప్రాజెక్ట్‌నే ప్రమాదంలోకి నెట్టేట్టుగా కూటమి సర్కార్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరంపై ప్రభుత్వం మొద్దునిద్ర వీడి, అంతర్జాతీయ నిపుణుల కమిటీ చేసిన సిఫారస్‌ల మేరకు ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకువెళ్ళాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే....చంద్రబాబు సీఎం అయ్యాక గతంలో చేసిన తప్పులనే మళ్ళీ పునరావృతం చేస్తూ పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేస్తున్నారు. గతంలో చేసిన తప్పుల నుంచి ఇప్పటికీ కూటమి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోకుండా కమీషన్ల కక్కుర్తితో రూ.990 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోంది. గతంలో సబ్ కాంట్రాక్టు పనులు చేసే బావర్స్ కంపెనీకి నేరుగా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు అప్పగించేశారు. దీంతో పనుల్లో జాప్యం, నాణ్యతాలోపం కొట్టొచ్చినట్టు కనపడుతోందని అంతర్జాతీయ నిపుణుల కమిటీ తాజాగా పీపీఏ, సీడబ్ల్యూసీలకు ఇచ్చిన ఒక నివేదికలో వెల్లడించింది. సీడబ్ల్యూసీ ఆమోదించిన డిజైన్‌ను తుంగలో తొక్కి 1.5 మీటర్ల మందంతో కాకుండా 0.9 మీటర్ల మందంతో బావర్ సంస్థ డయా ఫ్రం వాల్ పనులు చేస్తోందని అంతర్జాతీయ నిపుణుల కమిటీ ఎత్తిచూపింది. సీడబ్ల్యూసీ ఆమోదించిన మందం కంటే 0.6 మీటర్లు మందం తగ్గించి పనులు చేస్తున్నారని తప్పుపట్టింది. కాంక్రీట్ మందం సగానికి సగం తగ్గించేసినట్టు నిపుణుల కమిటీ తన నివేదికలో బట్టబయలు చేసింది. రాబోయే రోజుల్లో 190 టీఎంసీల నీటిని నిల్వచేసే పోలవరం ప్రాజెక్టుకు ఏదైనా జరిగితే ఉభయ గోదావరి జిల్లాలు కూడా తుడిచిపెట్టుకుని పోయే ప్రమాదం ఉంది. ఇది ముమ్మాటికీ క్షమించరాని నేరం. పునర్ నిర్మాణం చేసే పనుల్లో కూడా కనీస బాధ్యత తీసుకోవడం లేదు.పోలవరం ప్రాజెక్టు పనుల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి ఏడాది క్రితం సియాన్ హించ్‌బెర్గర్, మెస్సర్స్ సీ రిచర్డ్ డొన్నెల్లి, గియానో ఫ్రాంకో డీ క్యాప్పో, డేవిడ్ పాల్ సభ్యులతో కూడిన అంతర్జాతీయ నిపుణుల కమిటీని సీడబ్ల్యూసీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నాలుగోసారి మే నెల 5 నుంచి 9వ తేదీ వరకు పోలవరం ప్రాజెక్టు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. పనులపై అధికారులు, కాంట్రాక్టు సంస్థలతో సమీక్షించింది. క్షేత్ర స్థాయి పర్యటనలో గుర్తించిన అంశాలు, అధికారుల సమీక్షలో వెల్లడైన విషయాలు ఆధారంగా ఈ నెల 4న పీపీఏ, సీడబ్ల్యూసీలకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. ప్రాజెక్టు పనుల్లో లోపాలను ఎత్తిచూపుతూ, వాటిని సరిదిద్దుకోవడానికి చేపట్టాల్సిన చర్యలను ఆ నివేదికలో సిఫార్సు చేసింది.పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యాం (ఎర్త్ కమ్ రాక్ ఫిల్) గ్యాప్-2లో కేంద్ర జల సంఘం ఆమోదించిన డిజైన్‌కు విరుద్ధంగా పనులు చేస్తుండటాన్ని అంతర్జాతీయ నిపుణుల కమిటీ తీవ్రంగా ఆక్షేపించింది.

అఖండ భూమి

బుధవారం 11-06-2025

# భూభారతి రెవెన్యూ సదస్సులు ద్వారా స్వీకరించిన అన్ని ఆర్జీలను పరిష్కరించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా రైతులతో మాట్లాడి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కరించడం కోసమే ప్రభుత్వం భూభారతి ఆర్ఓఆర్ చట్టం తీసుకు వచ్చిందని ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కసరత్తును పరిశీలించి రెవెన్యూ సదస్సులలో రైతులు పెట్టుకునే ప్రతీ ఒక ప్రత్యేకతను కలిగి ఉంటుంది కాబట్టి ప్రతి అర్జీని మరియు ఆ అర్జీకి సంబంధించిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులన్నింటిని



కచ్చితంగా ఆన్లైన్లో పొందుపరిచాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి సాదా బైనామ, సీలింగ్, సర్వేనెంబర్, భూవిస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, లావని పట్టా అన్ని రకాల భూ సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా పనిచేయాలని తాసిల్దార్ సుధాకర్ మరియు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.



అలాగే ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని ఎంపీడీవో ప్రవీణ్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా లబ్ధిదారులు ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీణ, మండల ప్రత్యేక అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 12న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా. విద్యాసంస్థలు ప్రారంభించాలి



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యాసంస్థలను జూన్ 12న పునః ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా



కలెక్టర్ దోమకొండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల, వసతి గృహం, భోజనశాల,నివాసం, స్టోర్ రూం, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యాలయ ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు లేకపోవడం మూలంగా ఉపయోగించకపోవడంతో తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, మరుగుదొడ్లు, విద్యాలయం ఆవరణ కొంచెం దుమ్ము, ధూళి, చెత్తతో ఉంటాయని సిబ్బందితో మొత్తం క్లీన్ చేయించాలని, విద్యాలయం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి మొక్కలు నాటాలని, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా కడిగించి ఎక్కడ లీక్ లేకుండా పైపుల ద్వారా అన్ని అవసరాలకు ఉపయోగపడేలా సిద్ధం చేయాలని, డార్మెటరీ పైన డోమ్ పైకప్పు గాలితో దెబ్బతిన్నందున సరి చేసి వర్షం నీరు దార్మట్ లో పడకుండా చూడాలని, విద్యార్థుల ఆహారం కోసం ఉపయోగించే సరుకులను నాణ్యమైన వాటిని వాడాలని కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య ను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జూన్ 12 న విద్యాసంస్థల పునః ప్రారంభం ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల జోనల్ ఆఫీసర్ పూర్ణచంద్రరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి, డీఎస్సీడివో వెంకటేష్ ఎంపీడీవో ప్రవీణ్, గురుకుల విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి

సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలి

జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా చూడాలి

టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని కామారెడ్డి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఖండించారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా జయింట్ కలెక్టర్ ( రెవెన్యూ ) విక్టర్ , జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షి



ఛానల్ జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, శ్రీనివాసరావుని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో, దేశంలో ఎక్కడైనా జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. జర్నలిస్టుల రక్షణకు ఆయా రాష్ట్రాల



ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తయారుచేసి వాటిని అమలు చేసే విధంగా పోలీస్, రెవెన్యూ శాఖలను ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు కృష్ణమూర్తి, డాకూరి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాములు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ కే దశరథ్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, జె. తిరుపతిరెడ్డి, బీసు రాకేష్, సంయుక్త కార్యదర్శి సుంకరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ పూర్వ వైభవానికి “ యువ “ నాయకత్వం అవసరం




గిరిజన, గిరిజనేతరుల ఐక్యత తోనే పార్టీ బలోపేతం.

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** దశాబ్దల కాలంగా భారత కమ్యునిస్టు పార్టీ ఒక వెలుగు వెలిగి ఎన్నో పోరాటాల,ఉద్యమ స్ఫూర్తితో ముందుకు నడిచి యావత్తు మన్యనికే వన్నె తెచ్చిన భారత కమ్యూనిస్ట్ పార్టీ పూర్వ వైభవానికి భవిషత్ లో నేటి యువతరం తోనే మనుగడ సాధ్యపడుతుందనే అభిప్రాయాన్ని పలువురు గిరిజన, గిరిజనేతర వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. సుధీర్ఘకాల కమ్యునిస్టుల పోరాటంలో ఉమ్మడి విశాఖ మన్యంలో రాజకీయ పార్టీల పేరెత్తితేనే కమ్యునిస్టులనే చరిత్ర నేటికీ ఏ నోట వినిన చెప్పక తప్పదు. కొన్నేళ్ళుగా సీపీఐ పార్టీ తగిన నాయకత్వ లోపంతో పాటు ప్రజల్లో క్రమేపీ మార్పులు, ప్రభుత్వ పథకాలు, రాయితీల ప్రలోభాలకు దారితీస్తూ టీడీపీ, కాంగ్రెస్, వైసిపి ఇలా అనేక పార్టీల రుగ్మతలతో ఆకర్షిస్తూలై తగ్గుతూ వచ్చిన సందర్భాలతో పాటు, సీపీఐ పార్టీలో వృద్ధ నాయకులతో పోరాట ఉద్యమాల మనుగడ తగ్గి న నేపథ్యంలో స్వయం ప్రతిపత్తి తగ్గుతూ వచ్చిన పరిస్థితి ఏర్పడిందనేది జగమెరిగిన సత్యం. దీంతో గ్రామాల్లో, సర్పంచ్ లు, ఎంపీటీసీ, ఎంపీపీ అంటూ పెద్దగా స్థానిక ఎన్నికలతోనే దాదాపు సీపీఐ పార్టీ కి మన్యంలో పాడేరు జిల్లాలో కేడర్, లీడర్లు లేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి విషమ పరిస్థితిలో సీపీఐ పార్టీకి తిరిగి పూర్వ వైభవం (మనుగడ) రావాలంటే నేటి కాలానికి అనుగుణంగా పార్టీలో యువత కు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రధానంగా గిరిజన, గిజనేతర నాయకత్వంతో సామాజిక స్పృహ తో ముందుకు నడిచేందుకు ప్రధాన ఏజెండగా యువత కు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయం ప్రస్తుత కాలంలో వ్యక్తం అవుతుంది.

### పార్టీ మనుగడకు (గిరిజన , గిజనేతరుల)సమన్వయంతోనే సాధ్యం

గత చరిత్ర ఘటల్లో సీపీఐ పార్టీ ఏ పార్టీకి లేనంత ఐక్యత, గెలుపే లక్ష్యంగా పనిచేసే స్ఫూర్తి తో నడిచిందంటే అది కేవలం ఉమ్మడి విశాఖ జిల్లాలో కానీ, నియోజక వర్గాల వేర్పాటుతో కానీ గిరిజన, గిజనేతరుల ఐక్యత తోనే పోరాటాలు, ఉద్యమాలు సాగించతంతోనే పార్టీ బలోపేతంగా నడించిందని తిరిగి పాడేరు నియోజక వర్గంలోనే కాక, మండలాల్లో నూ అదే ఐక్యత కొనసాగితే మన్యం జిల్లాలోనే కాక, కొయ్యూరు మండలం నుండీ పాడేరు, అరకు నియోజక వర్గాల్లో సీపీఐ పార్టీ మరింత బలోపేతం అవటం ఖాయమని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

### కొయ్యూరు మండలం లో యువత కే పార్టీ మండల నాయకత్వం ఇవ్వాలి.

కొన్నేళ్లుగా సీపీఐ పార్టీకి సరైన కేడర్ లేక, ఉన్న కేడర్ తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో మళ్ళీ పూర్వ వైభవం వచ్చేందుకు యువత కే పార్టీ అధ్యక్ష, కార్యదర్శి లుగా నియమిస్తే పార్టీ బలోపేతానికి అవకాశం ఉంటుందని అంటున్నారు. గత రెండు దశాబ్దల క్రితం పార్టీ కొయ్యూరు మండలంలో మనుగడ సాగించిందంటే కేవలం గిరిజనేతరులతో కలిసి ఇటు పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు సమన్వయం చేసి పదవులు కొనగించటంతోనే పార్టీ ఏ ఒక్క పార్టీకి లేనంత కేడర్, లీడర్లు కానీ లేరనేది సాగిందని అదే పద్ధతిలో పార్టీ కార్యదర్శగా గిరిజనేతర వర్గానికి, అధ్యక్ష పదవి గిరిజన వర్గానికి కేటాయించి సమన్వయంతో పనిచేస్తే కొయ్యూరు మండలంలో పార్టీకి పూర్వవైభం తప్పదని తద్వారా నియోజక వర్గాల్లో మరింత సీపీఐ పార్టీ బలోపేతం అవటం ఖాయమని పలువురు మాజీ సీపీఐ నాయకులు, యువ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సైనింగ్ స్టార్స్ 2025 అవార్డుకు ఎంపికైన నీలాద్రి రావు పేట శ్రీ సహస్ర విద్యానికేతన్ విద్యార్థులు



అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే సైనింగ్ స్టార్ 2025 అవార్డుకు నీలాద్రి రావు పేట శ్రీ సహస్ర విద్యానికేతన్ కు చెందిన ఇద్దరు విద్యార్థినిలు ఎంపికయ్యారని స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కెమణికంఠ కుమార్ తెలియజేశారు. మంగళవారం రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకవర్గ మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ఎంపికైన బి నవ్య శ్రీహారిక, బి అర్చన అభినందనలు తెలియజేసి మీరు ఇలాగే చదువులని రాణించి మంచి ఉన్నత స్థితికి చేరాలని ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందుకున్న 20 వేల రూపాయలు నగదు, మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలచర్ల నాగేంద్ర చౌదరి, శ్రీ సహస్ర విద్యానికేతన్ విద్యాసంస్థ హెడ్మాస్టర్ సత్యనారాయణ, టీచర్స్ గంగాధర్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల ఇందిరమ్మ మోడల్ కాలనీలో వెలసిన శ్రీ బాల వరసిద్ధి వినాయక ఆలయ తృతీయ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహాయ సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా స్వామివారికి అభిషేకములు పూజలు నిర్వహించి వేద పండితులతో విఘ్నేశ్వర స్వామికి పూజలు నిర్వహించి భక్తులకు అన్ని రకముల సౌకర్యములు ఏర్పాటు కమిటీ సభ్యులు చేయడం జరిగింది గ్రామ ప్రజలు స్వామివారి పూజల పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదం పంచారు ఇందిరమ్మ మోడల్ కాలనీలో గల వినాయకుని గుడి వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి స్వామి వారి సన్నిధిలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి భక్తులు గ్రామ ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి స్వామివారి ప్రసాదం స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందారు

# కిశోర బాల బాలికల సాదికారత మనందరి బాధ్యత

ప్రజా ప్రతినిధులు, గ్రామ వార్డు, సభ్యులు, బాలికల తల్లితండ్రులతో సమావేశం..









**ఐ. పోలవరం జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని నిహారిక అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, గ్రామ వార్డు సభ్యులు, కిషోరి బాలబాలికలు తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ బాల్యవివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్ టచ్ బాడ్ టచ్, చట్టాల గురించి లింగ వివక్షత గురించి రక్తహీనత గురించి గత నెల రోజుల నుండి క్లాసులు జరుగుతున్నాయి అని వాటి ఆవశ్యకత గురించి క్లుప్తంగా చెప్పారు. ఈ సమావేశంలో విస్తరణాధికారి జే. మీనాక్షి, గ్రామ సర్పంచ్ రాఘవ రాజు, వైస్ ప్రెసిడెంట్, ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీ, ఎన్జీవో పి. వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు సాగిరాజు సూరిబాబు రాజు, బొంతు ప్రసాద్, మహిళా పోలీస్, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఒక మైలురాయిని ఎంచుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలి

ఎస్సై డి. స్రవంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థి దశలోనే ఒక మైలు రాయిని ఎంచుకొని జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేంతవరకు ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ముందుకు సాగాలని దోమకొండ ఎస్సై డి. స్రవంతి అన్నారు. మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన ముదాం శ్రీవల్లి పదవ తరగతిలో 566 మార్కులు సాధించింది. శ్రీవల్లి భిక్కనూరు మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో పదవ తరగతి పూర్తి చేసింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విద్యార్థి శ్రీవల్లిని ఎస్సై శాలువా తో సత్కరించి అభినందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ అనుకున్న గోల్ ను రీచ్ అయ్యేంతవరకు కష్టపడాలన్నారు. సాధించాలనే తపన దృఢంగా ఉంటే అనుకున్నది జీవితంలో తప్పకుండా చేరుకోగలమని సూచించారు. ఎంతటి వడిదడుగులు వచ్చిన చదువులో ముందుండాలని, కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, స్వామి పాల్గొన్నారు.

# రైల్వే మూడవ లైన్ పనులు నడుస్తున్న%శీ%దున బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు

బెల్లంపల్లి కొత్త బస్టాండ్ నుండి ఉదయం 3 గంటల ప్రాంతంలో మంచిర్యాలకు బస్సు నడపాలి

ఎంసిపిఐ(యూ)పార్టీ నాయకుల డిమాండ్



**బెల్లంపల్లి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కొత్త బస్టాండ్ లోనీ ఎంసిపిఐ(యూ)పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ... కాగజ్నగర్ నుంచి బెల్లంపల్లి వరకు రైల్వే మూడవ లైన్ పనులను నడుస్తున్న కారణంగా బెల్లంపల్లి ప్రజలు హైదరాబాద్ కు వెళ్లాలంటే నాన ఇబ్బందులు పడాల్సిన అవసరం ఏర్పడ్డది.అందువల్ల బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలను దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లి నుండి భాగ్యనగర్ సమయం లో ఉదయం 3 గంటల ప్రాంతంలో బెల్లంపల్లి కొత్త బస్టాండ్ నుండి మంచిర్యాల రైల్వే స్టేషన్ వరకు ఒక బస్సును నడిపించాలని మంచిర్యాల డి.ఎం కి,అదేవిధంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి ప్రజల తరపున ఎంసిపిఐ(యూ)పార్టీ విజ్ఞప్తి చేస్తుందన్నారు.రెక్కడితే గాని డొక్కాడని నిరుపేదలు బెల్లంపల్లి నియోజకవర్గంలో చాలామంది ఉన్నారు.బస్సులలో హైదరాబాద్ వెళ్దామంటే చార్జీలు పెట్టలేని పరిస్థితి,బెల్లంపల్లి నుండి మంచిర్యాలకు వెళ్లి భాగ్యనగర్ రైలు ఎక్కుదామంటే ఉదయం పూట అడ్డగోలుగా ఆటో కిరాయిలు ఎంగేజ్ తీసుకోపోయే పరిస్థితి ఏర్పడుతోంది కావున బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఏడు మండలాల ప్రజలకు సహకరించాలని ఎంసిపిఐ(యూ)పార్టీ విజ్ఞప్తి చేస్తుంది,ఈ కార్యక్రమంలో తోగరి రాహుల్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు...

# అన్ని గ్రామాలకు త్రాగునీరు అందేలా చూడాలి

**ఆర్డబ్ల్యూఎస్ అధికారికి వినతిపత్రం అందజేసిన సిపిఐ బృందం.**



**( పుల్లలచెరువు జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ముటుకుల సమ్మర్ స్టోరేజీని ఈనెల 8 న సిపిఐ బృందం సందర్శించిందని,వాటి లోపాలను తెలియజేస్తూ ఎర్రగొండపాలెం ఆర్డబ్ల్యూఎస్ డీ.ఈ ఎం. శ్రీనివాసులును కలిసి సిపిఐ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు మండల కార్యదర్శి జివి.గురునాథ%శీ% మాట్లాడుతూ , సిపిఐ బృందంతో ఆదివారం సమ్మర్ స్టోరేజ్ సందర్శించామని తెలిపారు. 2008లో ఆనాటి ప్రభుత్వం తాగునీటి కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజీ నిరపయోగంగా ఉందన్నారు. చెరువు చుట్టూ చిల్లకంప , ఫిల్టర్ సమస్య ఉందో పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరారు.పుల్లలచెరువు గ్రామంలో ఇంటింటా ఈ పథకానికి 1.25 కోట్ల రూపాయలు ఖర్చు చేసి కుళాయిలు ఏర్పాటు చేస్తే ఒక్క రోజు కూడా నీరు రావడం లేదు అన్నారు. ప్రభుత్వాలు మారాయి. అధికారులు మారినా, మాత్రం సమ్మర్ స్టోరేజి ట్యాంక్ పథకంలో మార్పురాలేదని అన్నారు .చెన్నయ్య మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ద్వారా అన్ని గ్రామాలకు నీరు చేరనట్లయితే మంచినీటి కొరత తీరుతుందని ,బిల్లులు మారుతున్నాయే కాని,కార్యరూపం దాల్చడం లేదన్నారు.నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ , సంపులు, ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశు భ్రపరచాలని, త్రిపురాంతకం,ఎర్రగొండపాలెం పుల్లలచెరువు,సమ్మర్ స్టోరేజ్ పథకాలకు మరమ్మతులు ఎప్పటికప్పుడు జరిగేలా చూడాలన్నారు.ఆర్డబ్ల్యూఎస్ డీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, త్వరగా చెరువును పరిశీలించి మరమ్మత్తులు చేపడతామని అన్ని గ్రామాలకు నీరు అందేలా పనులు చేపడతామన్నారు.జిల్లా అధికారులకు అధికారులు సమస్యలు తెలియజేసి, చర్యలు చేపడతామని తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు టీ సిహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే కృష్ణ గౌడ్ , ఎర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, పుల్లలచెరువు మండల కార్యదర్శి గురునాథం , త్రిపురాంతకం మండల కార్యదర్శి దాసరి మల్లికార్జునరావు , పెద్దారవీడు మండల కార్యదర్శి పూర్ణ కంటి తిరుమలయ్య , ఎర్రగొండపాలెం సహ కార్యదర్శి వెంకట శివయ్య , సిపిఐ నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీల ఎంపిక








**ముమ్మిడివరం జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కొమానపల్లి గ్రామంలో గ్రామ కమిటీ నిర్మాణం కోసం జిల్లా ఇంచార్జ్ డా.సామ్రాట్. కే.బి మధు మాదిగ, కో ఇంచార్జ్ దాన్ సూరి మాదిగలు హాజరై గ్రామ కమిటీ నిర్మాణంతో పాటు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహ నిర్మాణ భూమి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్నీ జులై 7న గ్రామ గ్రామాన పండుగ జాతరలాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అందుకోసం ఉద్యమం ప్రారంభం నుండి ఇప్పటిదాకా మన జాతి తో పాటు ఇతర కులాలు కుల సంఘాలు, ప్రజా సంఘాలు, పొలిటికల్ పార్టీలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు, ప్రజలను ఆహ్వానించి గౌరవించుకొని రాబోయే కాలంలో సమాజానికి అండదండగా ఉండాలని తెలిపారు. కొమానపల్లి గ్రామంలో అనేక సంవత్సరాలనుండి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నిర్మాణం పెండింగ్ లో ఉన్న విషయాన్నీ పూర్తిగా పరిష్కారం చేసుకొని ఈ రోజు విగ్రహము ఏర్పాటు చేయడానికి భూమి పూజ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ఎన్నికలలో భాగంగా ఐ. పోలవరం మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గా సవరపు వెంకట్ ను నియమించడం జరిగింది. అలాగే ముమ్మిడివరం మండలం కొమానపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా వంగలపూడి నరేంద్ర ఉపాధ్యక్షులు గా ఉందుర్తి సుదర్శన్ ప్రధాన కార్యదర్శి గా దిగుమర్తి శివప్రసాద్, కార్యదర్శి గా దిగుమర్తి వీరవెంకట సత్య నారాయణ సహాయ కార్యదర్శిగా దిగుమర్తి మహేశ్వర రావు కోశాధికారిగా దిగుమర్తి వెర్రియ్య, గౌరవాధ్యక్షులు గా ఉందుర్తి రమణ, సలహాదారులుగా వంగలపూడి సత్యనారాయణ, దిగుమర్తి నాగేశ్వరావు, దిగుమర్తి బుల్లి సతియ్య, ఎం ఎస్ ఎఫ్ కమిటి అధ్యక్షులు గా దిగుమర్తి నాగ సురేంద్ర మాదిగ ఉపాధ్యక్షులు గా దిగుమర్తి లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి రాయదుర్గ సురేష్, కార్యదర్శి ముమ్మిడివరపు ఉదయభాస్కర్ (చిన్న), సహాయ కార్యదర్శి మల్లిపూడి నరేంద్ర వర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు భైరవమూర్తి, ఆకుమర్తి మోహన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఖండవల్లి ఏలీయా మాదిగ, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బట్టి విక్రమార్కకు హెూమ్ మినిస్టర్ వివేక్ కు పవర్ ఫుల్ హెూదా ఆలస్యమేనయమైంది

**హైదరాబాద్ జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమే మంచిదయింది.. .. తెలంగాణ కేబినెట్ విస్తరణ జరిగింది. ఐదుగురు అన్న చోట ముగ్గురితో సరిపెట్టారు. సామాజిక సమతుల్యంతో కేబినెట్ పోస్టులు భర్తీ చేశారు. రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు అలకబూనినా.. కాంగ్రెస్ పెద్దలు నచ్చజెప్పడంతో కూల్ అయ్యారు. సుదర్శన్‌రెడ్డి మాత్రం ఇంకా ఫైర్ మీదే ఉన్నారు. ఆయన వర్గీయులు రాజీనామాలతో రచ్చ రాజేస్తున్నారు. ఇదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లారు. కేసీ వేణుగోపాల్, మల్లికార్జున ఖర్గేలను కలిశారు. కేబినెట్ విస్తరణ, ఆ తర్వాత జరిగిన పరిణామాలను అధిష్టానానికి వివరించారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుత మంత్రుల శాఖల మార్పులపై కూడా చర్చిస్తున్నారు.

**ఎవరికి ఏ శాఖ అంటే..!**

కొత్త మంత్రుల్లో వివేక్ వెంకటస్వామి కీలకమైన విద్యుత్ శాఖ కావాలని కోరుతున్నట్టు సమాచారం. వాకిటి శ్రీహరికి క్రీడ, యువజన, న్యాయ శాఖలు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. అడ్లూరి లక్ష్మణ్‌కి ఎస్సీ వెల్ఫేర్ శాఖ ఇచ్చే ఛాన్సెస్ ఉన్నాయి. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు దాదాపు ఫైనల్ అయ్యాయని అంటున్నారు. అయితే, ఇప్పటికే ఉన్న పలువురు మంత్రుల శాఖల మార్పులపైనే ప్రధానంగా చర్చ జరుగుతోంది.

**హెూంమంత్రిగా భట్టి?**

హెూం శాఖ ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే ఉంది. లా అండ్ ఆర్డర్‌కు ప్రత్యేకంగా ఓ మంత్రి ఉండాల్సిన అవసరం ఉందని అంటున్నారు. అందుకే, హెూంశాఖను భట్టి విక్రమార్కకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే.. ఆర్థిక శాఖను కూడా భట్టి దగ్గరే ఉంచుతారా? మరొకరికి బదలాయిస్తారా? అనేది ఆసక్తికరం. మిగతా మంత్రుల శాఖలోనూ స్వల్ప మార్పులు జరుగుతాయని ఢిల్లీ వర్గాల సమాచారం.

**సుదర్శన్‌రెడ్డి కోసం..**

మరోవైపు, సుదర్శన్‌రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించకపోవడంపై బోధన్ కాంగ్రెస్ నేతలు మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నారు. ఇప్పటికే 31 మంది నాయకులు పార్టీ పదవులకు రాజీనామా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కేబినెట్‌లో మరో ఇద్దరికి ఛాన్స్ ఉండటంతో ఇప్పుడు పోరాడితే.. అప్పటి వరకైనా వస్తుందనే ధీమాతో తగ్గేదేలే అంటున్నారు. బీటీ నగర్‌లో వాటర్ ట్యాంక్ ఎక్కి ఓ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. స్థానిక బస్ స్టాండ్ దగ్గర బోధన్ పట్టణ కాంగ్రెస్ నేతల నిరసన నిర్వహించారు. అటు, కేబినెట్ బెర్త్‌పై ఆశలు పెట్టుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాజిటివ్‌గా స్పందించారు. త్వరలోనే మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు వేములవాడ ఎమ్మెల్యే.

**కాంగ్రెస్‌లో ఆ మార్పు మంచిదే..**

గతంలో కాంగ్రెస్ పార్టీ అంటే అలకలు, గొడవలకు కేరాఫ్‌గా ఉండేది. రేవంత్ వచ్చాక అలాంటి వాటికి చెక్ పడింది. కేబినెట్ విస్తరణలో అసంతృప్తులను బుజ్జగించిన విధానం బాగుంది. ఇలా మంత్రుల పదవీ స్వీకారం ముగిసిందో లేదో.. అలా ఇంఛార్జ్



మీనాక్షి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆశావహుల ఇంటికి వెళ్లి కలిశారు. వారికి ఈసారి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేకపోయారో వివరంగా చెప్పారు. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని నచ్చజెప్పారు. ఆ చర్చలు ఫలించి ఎలాంటి అసంతృప్తులు లేకుండా కేబినెట్ కథ సుఖాంతం అయింది. కాంగ్రెస్‌లో ఇలాంటి మార్పు మంచిదే.

# గోదావరి పుష్కరాలకు తేదీలు నిర్ణయం 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు







**రంగారెడ్డి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది, పుష్కరాలు ఈసారి కూడా ఘనంగా నిర్వహించాలని 2027 జూలై 23 నుంచి ఆగస్టు 3వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించింది, ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరిగే పుష్కరాల కోసం ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది. ఈసారి గోదావరి పుష్కరాల నిర్వహణలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ సారి పుష్కరాల కోసం దాదాపు ఎనిమిది కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేసిన ప్రభుత్వం అందుకు తగినట్లు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవడమే కాకుండా, మహిళలకు ప్రత్యేకంగా స్నానఘాట్లను పరిశీలిస్తుంది.ఎక్కడైనా స్నానాలు చేసేలా...2015 లో ఇదే గోదావరి పుష్కరాల ప్రారంభం వేళ చోటు చేసుకున్న ఘటనలు దృష్టిలో ఉంచుకొని అందరూ ఒకే ఘాట్‌లో స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయొచ్చని ప్రచారం చేయనుంది. గోదావరి జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి అధికార యంత్రాంగం దాదాపు 94 కోట్ల రూపాయలతో ప్రతిపాదలు సిద్ధం చేసింది. కేంద్ర ప్రభుత్వం ముందస్తుగానే గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే వంద కోట్ల రూపాయల నిధులను కేటాయించింది. రైల్వే శాఖ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన కోసం రాజమండ్రి రైల్వే స్టేషన్ కు 271.43 కోట్ల రూపాయలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. అలాగే యాత్రికులు బస చేసేందుకు తాత్కాలిక టెంట్లను మహా కుంభమేళా తరహాలో చేయాలని కూడా భావిస్తుంది. రాజమండ్రిలోనే కాకుండా...దేశంలో ప్రధాన ప్రాంతాల నుంచి రాజమండ్రికి ప్రత్యేక రైళ్లు నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధమయింది. ముందస్తుగానే వాటి వివరాలు వెల్లడిస్తామంటున్న అధికార యంత్రాంగం టిక్కెట్లు కూడా ముందు నుంచి బుక్ చేసుకోవడానికి వీలుగా ప్రకటించనుంది. గోదావరి తీరంలో ఎన్ని పుష్కర్ ఘాట్లు ఏర్పాటు చేయాలన్న దానిపై అధ్యయనం చేయనున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న ఆధ్యాత్మిక విశిష్టతను అనుసరించి ఘాట్ లను ఏర్పాటు చేయడమే కాకుండా ఆ ఘాట్లలో అవసరమైన రవాణా సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందరూ రాజమండ్రికి కాకుండా మిగిలిన ప్రాంతాలకు కూడా వెళ్లేలా ప్రచారం కల్పించేందుకు ముందస్తు నుంచే చర్యలు తీసుకోవాలని నిశ్చయించింది.

## ప్రజలకు నిత్యం సేవలు అందిస్తున్న అధికారులను సత్కరించిన

**అంకంరెడ్డి నూకరాజు నాయుడు చార్ ట్రస్ట్ సభ్యులు**









**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో జూన్ 2 మూడో తేదీల్లో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మవారి జాతర మహెూత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గత వారం రోజులుగా నాతవరం మండల అధికారులు అయినటువంటి తాసిల్దార్ ఏ వేణుగోపాల్ నాతవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ భీమరాజు నాతవరం మండలం విద్యుత్ శాఖ అధికారి ఎస్ చంద్రమౌళి విద్యా శాఖ మండల టు అధికారి కామరెడ్డి వరహాల బాబు నిరంతరము పనిచేసే గ్రామ పండగ సందర్భంగా ఎనలేని సేవలు చేసి గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధికి సహకరించినందున అంకంరెడ్డి నూకరాజు నాయుడు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చిరు సత్కారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు సహాయ సహకారంతో చేయడం జరిగింది

## కల్తీ విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేస్తాం

**టాస్క్ ఫోర్స్ అధికారి అపమ..**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** రైతులకు వర్షాకాలంలో వ్యవసాయ క్షేత్రాలలో పంటలు వేసుకునేందుకు సీడ్స్ దుకాణాల యజమానులు కల్తీ విత్తనాలు విక్రయాలు జరిపితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ టీం అధికారి ఆపామా మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయం చేసుకునేందుకు రైతులు సిద్ధమయ్యారని కొందరు సీడ్స్ దుకాణ యజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠినమైన కేసులతో పాటు చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. రైతులు నకిలీ విత్తనాలు విక్రయాలు జరిపిన వారిపై పూర్తిస్థాయి వివరాలు టాస్క్ ఫోర్స్ అధికారులకు తెలియజేస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆమె అన్నారు. రైతులు పంటలు వేసే ముందు స్వచ్ఛమైన మంచి దిగుబడులు ఇచ్చే విత్తనాలను ఎంచుకొని పంటలు వేసుకోవాలని ఆమె తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నకిలీ విత్తనాలు కొని పంటలు వేసుకోవద్దని దీనిపై రైతులు పూర్తిస్థాయిలో విత్తనాలు ఎంచుకొని వ్యవసాయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏ డి ఏ, దోమకొండ మండల వ్యవసాయ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సన్మానించిన దోమకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి నియమించారు. దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి ఆయన అనుచరులతో కలిసి శాలువా కప్పి స్వీట్లు తినిపించారు. ఆయన భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఆయనకు అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అండెం శంకర్ రెడ్డి, పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

**జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన సామాజిక న్యాయం హామీనీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి,ఎస్సీ,ఎస్టీ కులాలకు సంబంధించి మంత్రివర్గ విస్తరణలో రాజ్యాధికారాన్ని ఇవ్వడం హర్షణీయమన్నారు జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి దక్కాలనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సంకల్పంలో భాగంగానే ఎస్సీ, ఎస్టీ,బీసీలకు కేబినెట్ లో చోటు , టి పీసీసీలో పదవులు దక్కాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీ పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాలకతీతంగా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దళితులకు, బీసీలకు కేటాయించిన మంత్రి పదవులు, పార్టీ పదవులే కాంగ్రెస్ పార్టీ,ప్రజా ప్రభుత్వ పనితీరుకు ప్రజా పాలనకే నిదర్శనమన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం సాధ్యమని బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో కులగణన, ఎస్సీ వర్గీకరణ చేయడమే కాకుండా వాటిని పదువుల పంపిణీలో అమలు చేస్తూ దేశానికే తెలంగాణ మార్గం చూపుతుందని దేశంలో కులగణన చేస్తే ఎస్సీ, బీసీలకు ఎలాంటి రాజకీయ , ఇతర ప్రాధాన్యాలు చేకూరుతాయనే విషయంలో తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచిందన్నారు ఇలా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డీకి, మంత్రి వర్గానికి, ఎస్సీ,ఎస్టీ,బీసీ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వంలో తన వంతు పాత్ర పోషిస్తూ సలహాలు ఇస్తూన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపుతున్నామన్నారు

## ప్రపంచ ఐ డొనేషన్ దినం సందర్భంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం




**బెల్లంపల్లి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో శాంభవి ఐ విజన్ సెంటర్ బెల్లంపల్లి ఆవరణంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 14 మంది శుక్లాలను గుర్తించి వారిని ల్లయన్స్ ఐ అస్పత్రిలో ఉచిత కంటి ఆపరేషన్ చేయించబడును అని క్లబ్ అధ్యక్షులు లయన్ కట్కురు సత్యానారాయణ,ట్రెజరర్ లయన్ ఆదర్శ్ వర్ధన్ రాజ్,మరియు క్లబ్ సెక్రటరీ లయన్ పైడాకుల రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ దేవయ్య హాజరయ్యారు. వారు లైన్స్ క్లబ్ సేవలను కొనియాడారు. అలాగే కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్యను బెల్లంపల్లి పట్టణానికి మరి పరిసర ప్రాంతాలకు ఇలాంటి సేవలందిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్న రాజం,సోషల్ వర్కర్ రాజేందర్ మరియు,శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి
బుధవారం 11-06-2025

# బదిలీ అయిన అధికారి ఆదేశాలు...!

ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పాటించాడు

మున్సిపాలిటీలో కుర్చీ ఎత్తుకెళ్లారు.

చిలకలూరిపేట మున్సిపాలిటీలో మహిళా ఉద్యోగి నిర్వాకం...

**చిలకలూరిపేట జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** నిబంధనలు తెలియకపోతే ఇందులో తప్పు ఏం ఉందని అని భ్రమించాల్సి ఉంటుంది. చిలకలూరిపేట కార్యాలయంలో జరిగిన ఓ సంఘటన చిన్నదిగా కనిపించినా, నిబంధనల ప్రకారం చూస్తే పెద్ద తప్పు చేసినట్లే. ఓ అధికారి తప్పు చేయమని ఆదేశించటం పరిపాటి ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వెనువెంటనే నిబంధనల ఉల్లంఘనకు పాల్పడ్డాడు. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసి ఇటీవల బదిలీ అయిన ఓ మహిళా ఉద్యోగి చేసిన నిర్వాకం ఇది. ఆ మహిళా ఉద్యోగి స్థానికంగా పనిచేస్తున్న క్రమంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఆమెకు విలువగల కుర్చీ ఒకటి బహుకరించారు. ఆమె ఇటీవల వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లింది. అయితే కుర్చీ మీద ప్రేమ చావలేదనుకుంటా.. ఆ కుర్చీని తీసుకురమ్మని ఆమె విభాగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని పురమాయించింది. ఇంకేముంది ఎవరికి తెలియకుండా కుర్చీ ఆమె వద్దకు చేరి పోయింది. ఇది అసలు కథ. ఇలా మున్సిపాలిటీ నుంచి ఏదైనా ఎత్తుకెళ్లవచ్చా...అనే సామాన్యుల ప్రశ్నలకు సమాధానం ఇది.




ఇందుకు సంబంధించి నిబంధనలు ఏం చెబుతున్నాయో చూద్దాం. అది ప్రభుత్వ ఆస్తి కాదని, తన వ్యక్తిగత ఖర్చుతో కొనుగోలు చేశామని, లేదా గిఫ్ట్ ఇచ్చారని, కాబట్టి బయటకు తీసుకువెళ్లడం తప్పేలా అవుతుందని సదరు ఉద్యోగి ప్రశ్నించవచ్చు. కాని ఈ వాదన బయటకు చూస్తే సరైనట్టే అనిపిస్తుంది. కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఇది స్పష్టంగా తప్పుగా పరిగణించబడుతుంది.

**ఉద్యోగి చేసింది ఇలా తప్పే....**

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఉద్యోగుల నిబంధనలు , 1968 %ఱ% సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ ప్రకారంలి:ఉద్యోగి ప్రైవేట్ వ్యక్తుల నుండి గిఫ్ట్ తీసుకోవాలంటే, రికార్డు చేయాలి, అధికారి అనుమతి తీసుకోవాలి.ఆఫీసులో గిఫ్ట్ వస్తువును వాడితే, అది ఆ



కార్యాలయ ఆస్తిగా పరిగణించబడుతుంది. స్టాక్ రిజిస్టర్లో ఎంట్రీ లేకుండా, అనుమతి లేకుండా ఆస్తిని తరలించడం, క్రమశిక్షణ చర్యలకు దారితీయవచ్చు. ఇది అధికార దుర్వినియోగం కింద పరిగణించబడే అవకాశముంది.

**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చేసింది పెద్ద నేరం**

బదిలీపై వెళ్లిన అధికారి చెప్పింది కదని నిబంధనలకు అతిక్రమించి ప్రభుత్వ కార్యాలయంలోని వస్తువును తరలించటం నేరంగానే పరిగణించాల్సి ఉంటుంది. ఇలాంటి పనిచేసే క్రమంలోనే తన విధులు, నిబంధనల గురించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి అవగాహన ఉండాలి. కార్యాలయానికి చెందిన వస్తువులను, ఫైళ్లను తరలించటం ఎంత పెద్ద నేరమో తెలియాల్సి ఉంది.ప్రభుత్వ కార్యాలయంలో అంతా నిబంధనల ప్రకారం జరగాలి. నిబందనలు అతిక్రమిస్తే చర్యలు ఇలా ఉంటాయని తెలిసే విదంగా ఉన్నతాధికారులు స్పందించాలి.

# లాభనష్టాలు చూడకుండా రైతుల కష్టానికి విలువ ఇవ్వండి : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూన్ 10 ( అఖండ భూమి న్యూస్):** బర్లీ పొగాకు రైతులకు అన్యాయం జరిగితే ముఖ్యమంత్రి సహించరని, కూటమిప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలన్న ధృఢచిత్తంతో ఉందని, ఇచ్చిన మాటకు కట్టుబడి కంపెనీలు రైతుల్ని ఆదుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పల్నాడు జిల్లా కలెక్టరేట్లో బర్లీ పొగాకు కొనుగోళ్లపై కలెక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అత్యున్నతస్థాయి సమావేశంలో ప్రత్తిపాటి రైతులు, బయ్యర్లకు పలు కీలకసూచనలు చేశారు. తమ వద్ద ఉన్న పొగాకునిల్వలు అమ్ముకోవడానికి ఇన్నాళ్లు వేచిచూసిన రైతులకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్న ప్రత్తిపాటి, కొనుగోలుదారుల ఒత్తిడితో ఎవరూ తొందరపడి తక్కువ ధరకు అమ్ముకోవద్దని హితవుపలికారు. ప్రభుత్వ ఒత్తిడితో కొనుగోళ్లు ప్రారంభించిన కంపెనీలు.. మొక్కుబడిగా తక్కువ ధరకు కొని చేతులుదులుపుకునే ప్రయత్నాలు చేయకుండా, రైతులకు నష్టం లేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. పొగాకు కంపెనీలు హామీ ఇచ్చినందునే ఈ సంవత్సరం రైతులు అధికంగా పొగాకు సాగుచేశారని, తమను నమ్మిన రైతుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత కంపెనీ యాజమాన్యాలపైనే ఉందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. లాభనష్టాలు పక్కన పెట్టి, రైతుల కష్టానికి విలువ ఇవ్వాలన్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రాకపోతే రైతులు ఎలా బతకాలని, ఎంతకాలం నష్టపోవాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు.

**కొనుగోళ్లలో తొలి ప్రాధాన్యత రైతులకే ఇవ్వాలి..**

ప్రభుత్వం నిర్దేశించిన రూ.12వేల ధర ప్రతి రైతుకు అందించాల్సిన బాధ్యత కంపెనీలదేనని, రైతువద్ద ఉన్న చివరి ఆకువరకు కొనేబాధ్యత తీసుకోవాలని ప్రత్తిపాటి ఆదేశించారు.



సరుకు బాగాలేదని, రంగు.. నాణ్యత తగ్గిందని చెప్పకుండా ఈ సంవత్సరం రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రత్తిపాటి కంపెనీల ప్రతినిధుల్ని కోరారు. ప్రధాన కంపెనీలన్నీ రైతులకు అండగా నిలిస్తే, ప్రభుత్వం కూడా తగిన సహాయసహకారాలు అందిస్తుందన్నారు. లాభనష్టాల గురించి ఆలోచించకుండా, నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడంపైనే కంపెనీలు శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. నారు ఎంపిక దశలోనే చాలామంది రైతులు నష్టపోయారని, ఇబ్బందులు..సమస్యలు అధిగమించి సాగుచేసిన రైతులకు కూడా న్యాయం చేయకపోతే ఎలాగని ప్రత్తిపాటి కంపెనీల ప్రతినిధుల్ని ప్రశ్నించారు. ఎకరాకు రూ.1.25 లక్షల నుంచి రూ.1.50 లక్షలవరకు పెట్టుబడి పెట్టారని, రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా అందివ్వకపోతే ఎలాగన్నారు. ప్రభుత్వసూచనల ప్రకారం కంపెనీలు, బయ్యర్లు పొగాకు రైతులకు న్యాయంచేయాల్సిందేనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. కొనుగోళ్లలో తొలిప్రాధాన్యత రైతులకే ఇవ్వాలని, వారివద్ద సరుకు లేకపోతేనే







ఇతరుల వద్ద కొనాలని మాజీమంత్రి తెలిపారు. కంపెనీలు... వాటి తరుపు బయ్యర్లు వెంటనే వేగంగా కొనుగోళ్లు జరపాలని, ప్రభుత్వం కూడా 16వ తేదీ నుంచి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంబిస్తుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, డి అర్ వో మురళీ, జిల్లా అధికారులు, చిలకలూరిపేట అగ్రికల్చర్ అధికారులు, నాయకులు వీరారెడ్డి, నెల్లూరి సదాశివరావు , జవ్వాజి మధన్ మోహన్, గట్టినేని రమేష్ , రైతులు పలువురు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే. రాంచందర్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పవన్, వెంకటేష్, మల్లేష్, రాకేష్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన టిడిపి నాయకులు



మండల ప్రధాన కార్యదర్శి" తోటా దొరబాబు"

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** మండలంలో నూతనంగా వీధుల్లో చేరిన మండల అభివృద్ధి అధికారి జెడివి ప్రసాద్ ను మండల టిడిపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాల్వాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సైతం ప్రభుత్వం అందించే అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ఎంపీడీవో జీడివి ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మేడిపోయిన సత్తిబాబు యూనిటీ ఇన్చార్జ్ కొనిశెట్టి చంద్రరావు జిలకర శ్రీను తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బూధ రాళ్ల పండు భూత్ ఇన్చార్జ్ వజ్రపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభ పురస్కారానికి బేతని విద్యార్థులు

**కాట్రేనికోన జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రతిష్టాత్మకమైన ప్రతిభా పురస్కారం 2025 అవార్డులకు ఉప్పూడి బేతని స్కూల్ కి చెందిన మట్టపర్తి లక్ష్మి, కొప్పాడి జ్యోతి , పోలిశెట్టి ప్రణతి ఎంపికైనట్లు బెతని స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణి తెలిపారు. ఈనెల 9వ తారీకు అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్ లో జరిపిన ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ మరియు డాక్టర్. రావిరాల మహేష్ కుమార్ ఐఏఎస్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ వివరించారు. విజేతలను బేతని స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.




## ఫ్రెండ్లీ క్లబ్ ఆధ్వర్యంలో.. శ్రీవాణికి ఘన సత్కారం



**కాట్రేనికోన జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ఈ వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కాట్రేనికోన లో ఫ్రెండ్లీ క్లబ్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత సంగీత శిక్షణ "స్వర కామాక్షి" కార్యక్రమం లో భాగంగా, సంగీత కళాకారిణి శ్రీమతి ఆణివిళ్ళ శ్రీవాణి సుబ్బలక్ష్మి చే శ్రీ తేజస్విని జ్యోతిషాలయం వేదిక గా నెల రోజుల పాటు నిర్వహించిన కార్య క్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఫ్రెండ్లీ క్లబ్ సభ్యులు మరియు ఉచిత స్వర శిక్షణ పొందిన బాలబాలికలు శ్రీవాణిని ఘనంగా సత్కరించారని ఫ్రెండ్లీ క్లబ్ వ్యవస్థాపకుడు ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రి తెలియజేసారు. స్వర వాణి మిత్ర అనే బిరుదు పురస్కార ప్రశంసా పత్రము సుబ్బలక్ష్మికి అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంధి నానాజీ, తాతపూడి లక్ష్మీ నారాయణ మూర్తి, చెరకు శివయ్య, మల్లాడి రాధాకృష్ణ, కోటిపల్లి నరేంద్ర, శ్రీమతి ఆకొండి సూర్యకాంతం, ఆకొండి లీల, వి. మాధవి, పార్థు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం గ్రామ పర్యటన లో భాగంగా పలు కుటుంబాలను పరామర్శించిన మురళీ రాజు

**జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదం లో గాయమై బాధపడుతున్న శంఖవరం మండలం, అన్నవరం గ్రామానికి చెందిన కొల్లు నాగ సత్తిబాబు గారిని పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని 5000 ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా ఉంటానని దైర్యం చెప్పిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైసిపీ ఎంపీటీసీ దడాల సతీష్ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు తాటిపాక కృష్ణ బలువు బాబి ఈగల రాఘవ పెద్దింటి లక్ష్మణ్ మాజీ ఉపసర్పంచ్ కొల్లుబోయిన సత్యనారాయణగంపల జయ గంగరాజు తదితరులు పాల్గొన్నారు




## మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల బహిరంగ వేలం నోటిసు



**చిలకలూరిపేట జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** పురపాలక సంఘమునకు సంబందించిన షాపింగ్ కాంప్లెక్స్ అయినటువంటి ప్రకాశం బిల్డింగ్ -2 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం. 18, 19 మరియు 22, 25 (జనరల్ కేటగిరి), ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 15 (జనరల్ కేటగిరి), (ఐ డి ఎస్ ఎమ్ టి). బి.-బ్లాక్-1 (జనరల్ కేటగిరి) గాంధీ పార్క్ దక్షిణం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 1,3, 16, 18, మరియు 19 (జనరల్ కేటగిరి) గాంధీ పార్క్ ఉత్తరం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం. 2,7,9,10, 11, 12 మరియు 13 (జనరల్ కేటగిరి), వద్దే నాగేశ్వరరావు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూమునెం. 1,3 మరియు 8 (జనరల్ కేటగిరి), సోమేపల్లి సాంబయ్య మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూమునెం. 6 (డి) (జనరల్ కేటగిరి) బింగి రామూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూమునెం. 7,8, మరియు 9 (ఎస్సీ కేటగిరి) 11 (ఎస్టీ కేటగిరి) 10 మరియు 12 (జనరల్ కేటగిరి), లకు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున సదరు షాపురూములను స్వాధీనం చేసిన నాటి నుండి 3 సంవత్సరాల వరకు లీజు హక్కు కల్పించుటకు గాను ది. 12.06.2025 తేది అనగా గురువారం ఉదయం 11.00 గంటలకు పురపాలకసంఘ కార్యాలయం మున్సిపల్ కమిషనర్ వారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారిచేగాని షాపురూముల బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

**గమనిక :** మిగిలిన వివరముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.

## 2వ వార్డులో మొక్కలు అందజేసిన మున్సిపల్ సిబ్బంది







**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు మంగళవారం నాడు2వ వార్డులోని వార్డ్ ప్రజలకు మున్సిపల్ సిబ్బందిచే మొక్కలను అందజేయడం జరిగింది. మరియు ఎస్సీ వాడలో మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. రెండో వార్డ్ లోని విద్యానగర్ లో గల మంచినీటి వాటర్ ట్యాంక్ శుభ్రం చేయడం మరియు క్లోరినేషన్ చెక్ చేయడం జరిగింది. జెసిబి తో మురికి కాలువలను శుభ్రం చేయడం జరిగింది. పట్టణంలోని దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ అన్నారు లేకపోతే. చర్యలు తప్పవని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో భీమ్గల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, మేనేజర్ నరేందర్, మున్సిపల్ సిబ్బంది, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య పరస అనంతరావు వాకా మహేష్ సాయి కుమార్ కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కల్పన దేశాయ్ గంగామణి ఎంకమ్మ మెప్మా బద్రి జలజ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వార్డ్ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు భీమ్గల్ కమిషనర్ గోపు గంగాధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు పెద్ద సంఖ్యలో కాలోనివాసులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు చేతుల మీదుగా "షైనింగ్ స్టార్" అవార్డు

పోతవరం కేజీబీవీ విద్యార్థిని షేక్ నాగూర్ షర్మీ..1000 మార్కులకు గాను 926 మార్కులు

20వేల చెక్ ను అందుకున్న విద్యార్థిని..



**చిలకలూరిపేట జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పేట రూరల్ పరిధిలోని పోతవరం కేజీబీవీ విద్యార్థిని షేక్ నాగూర్ షర్మీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.1000 మార్కులకు గాను 926 మార్కులు సాధించి గొప్ప విజయాన్ని అందుకుంది.షర్మీకి పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా "షైనింగ్ స్టార్" అవార్డు లభించింది.ఈ విజయం ఆమె కృషికి, పట్టుదలకు నిదర్శనం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్.అషరీఫున్ మాట్లాడుతూ విద్యారంగంలో మెరిట్ సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించేలా ఇలాంటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావులకే దక్కుతుందన్నారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించటం సరికొత్త అధ్యాయమన్నారు. కేజీబీవీ పోతవరం నుంచి ఈ పురస్కారం అరవింద్ బాబు కలెక్టర్ పి.అరుణ్ బాబులు చేతుల మీదుగా అందుకొని 20వేల రూపాయలు చెక్కునందుకోవటం ఎంతో గర్వకారణంగా ఉందని కేజీబీవీ ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట వ్యవసాయ అధికారులు బదిలీ.

**చిలకలూరిపేట జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్ సాధారణ బదిలీల్లో భాగంగా చిలకలూరిపేట నియోజకవర్గంలోనే యడ్లపాడుకు బదిలీ అయ్యారు.యడ్ల పాడు వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న సరిత చిలకలూరిపేట మండలం వ్యవసాయ అధికారిగా,చిలకలూరిపేట వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న శ్రీలత నాదెండ్ల మండలం వ్యవసాయ అధికారిగా బదిలీ అయ్యారు. బదిలీ అయిన ముగ్గురు వారికి కేటాయించిన మండలంలో మంగళవారం విధుల్లో చేరారు.




## ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ కు రక్షణ కల్పిస్తాం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇవిఎం గోడౌన్ కు రక్షణ కల్పించాలని సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్. మూడు నెలల సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఎలక్షన్ ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గోడౌన్ లో సెక్యూరిటీ కోసం ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఇతర సెక్యూరిటీ మెజర్మెంట్స్ పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంసీ భద్రపరిచిన గదుల తాళాలు తెరిచి ఈవీఎంలను పొందుపరిచిన బాక్సులను పరిశీలించి మళ్లీ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆయా గదులకు తాళం వేసి సీలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్షన్ ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీల చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం గోడౌన్ రక్షణ చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, ఐఎన్సి, బిజెపి, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీ, టిడిపి పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ డిటి అనిల్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## మోదకొండమ్మకు పసుపు కుంకుమ సారే సమర్పణ





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** పెదమాకవరం రామరాజుపాలెం గ్రామాల మధ్యన వెలసిన ఈ ప్రాంత వాసుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీమోదకొండమ్మ తల్లి ఉత్సవంలో భాగంగా పసుపు కుంకుమ సారే సమర్పణ కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. రామరాజుపాలెం పెదమాకవరం గ్రామాల మధ్యన వెలసిన మోదకొండమ్మ తల్లి ఉత్సవాలను గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత వాసులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల ఈ ప్రాంతంలో 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా ఆలయాన్ని తొలగించడంతో నూతన ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఉత్సవాల నిర్వహణ ఆలస్యంగా చేపట్టారు. ఉత్సవాల్లో భాగంగా పెదమాకవరం పీఠం వద్దనుండి డప్పు వాయిద్యాలు నడుమ భక్తులు అమ్మవారి ఘటాలను ఆలయం వరకు భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి పసుపు కుంకుమ సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు భక్తులు హాజరై మోదకొండమ్మకు పసుపు కుంకుమ సమర్పణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## తిమ్మాపురం ఎస్సీ అంగన్వాడీ లో కిషోర్ బాలికల సమ్మర్ క్యాంపులు ముగింపు కార్యక్రమం,,



**దోర్నాల జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండలం తిమ్మాపురం ఎస్సీ అంగనవాడి కేంద్రం నందు కిషోర్ బాలికల సమ్మర్ క్యాంపుల ముగింపు కార్యక్రమం స్థానిక అంగన్వాడీ కార్యకర్త కోడి రాణి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ కమల కుమారి పాల్గొని ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలు ఆరోగ్యం వంతులుగా ఉండాలంటే మంచి పోషకాహారాలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆమె అన్నారు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి కిషోర్ బాలికలకు వివరించడం జరిగింది, బాల్య వివాహాలు అరికట్టాలని 18 సం. నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో అంగనవాడి తల్లులు బాలింతలు గర్భవతులు పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ , సచివాలయం మహిళా పోలీస్ అనంతలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు,%+%. సుహాసిని దొడ్డ రామలక్ష్మి కుమారి, కోడి రాణి, ఆయా కే విశ్రాంతమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు సత్యనారాయణ, శివరామకృష్ణ ప్రసాద్ బాబు

విద్యార్థులు కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదు, ఈతరం హై స్కూల్ డైరెక్టర్లు.



**చిలకలూరిపేట జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని ఇతరం పబ్లిక్ స్కూల్ డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివరామకృష్ణ ప్రసాద్ బాబు అన్నారు.నాదెండ్ల మండలంలోని ఆరుగురు విద్యార్థులు ఫైనింగ్ స్టార్ పుష్కరాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు 20 వేల రూపాయల నగదు తో పాటు ప్రశంసా పత్రం అందజేశారు ఈ సందర్భంగా సత్యనారాయణ, ప్రసాద్ బాబు మాట్లాడుతూ 2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో పాఠశాలకు చెందిన షేక్ షహీర 588 మార్కులు, తిరుమల భువన శ్రీ 583 మార్కులు సాధించి 20వేల రూపాయల నగదు ప్రశంసా పత్రం అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తున్నామన్నారు. వీరితోపాటు తూబాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రత్తిపాటి అమూల్య 593 మార్కులు, చిరుమామిళ్ల నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన పిట్టల విజయలక్ష్మి591, ఏపీ మోడల్ పాఠశాలకు చెందిన మెగావత్ జై శ్రీ 583, గణపవరం కేల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన మాలంపాటి నాగ సతీష్ కుమార్575 మార్కు సాధించి పుష్కరణలు అందుకొన్నారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు చేతుల మీదుగా ఈ పుష్కరాలు అందుకున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు.

## ప్రజలను మోసం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం..

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు..





**శంకవరం: జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ప్రజల్ని మోసం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం లక్ష్యమని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం ములగపూడి, రాజవరం, మెరక చామవరం గ్రామాల్లో ముద్రగడ గిరిబాబు పర్యటించారు. రాజవరంలో సర్పంచ్ సోమరౌతు తిరుమల వెంకన్న దొర నివాసంలో గిరిబాబు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. గిరిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కులాలు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తే ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేయడంపై గిరిబాబు ధ్వజమెత్తారు. ఏడాది పాలనలో రాష్ట్రానికి చేసింది అభివృద్ధి ఏమైనా ఉందా అని అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకుని ప్రజల్ని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి కక్ష సాధింపులు చర్యలు చేపడుతున్నారని సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ ను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు చిన్న దివానం, వాసిరెడ్డి జమీల్, వాసిరెడ్డి భాస్కర్ బాబు,అంకం రెడ్డి సతీష్, చింతకాయల సత్యనారాయణ, సర్పంచ్ లు రాపర్తి రామకృష్ణ, సర్నం శ్రీను, పులి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు



**యర్రగొండపాలెం జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేసి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై బాలయ్యకు మద్దతుగా నినాదాలు చేసి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. పలువురు నాయకులు బాలకృష్ణ సేవలు, రాజకీయ నాయకత్వాన్ని కొనియాడుతూ ఆయన. ఆయురారోగ్యాలతో రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ యువత, మహిళా విభాగం కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొని బాలకృష్ణ సినిమాలు. ఆయన సామాజిక సేవలను ప్రస్తావిస్తూ ఆయన్ను ఆరాధనీయ వ్యక్తిగా వర్ణించారు. అనంతరం స్థానికంగా సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ వైద్యశాలలో పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల సత్యనారాయణ గౌడ్, వేగినాటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ల మల్లికార్జున,ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు గౌడ్,షేక్ మస్తాన్ వలి. షేక్ వలి, దొంతా వెంకట్రావు గౌడ్, యూసూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా,రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.



**యర్రగొండపాలెం జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** దర్శిలో జరుగు జిల్లా మహాసభలను, ఒంగోలులో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో జిల్లా మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ దర్శిలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి అవసరమని అన్నారు.ఈ జిల్లా మహాసభల్లో ప్రకాశం జిల్లా పచ్చిమ ప్రాంత సంజీవని అయినా పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి చేసేలా తీర్మానం చేస్తామని అన్నారు. నిర్వాసితులకు పక్క గృహాలు, రావలసిన ప్యాకేజిలు వెంటనే చెల్లించే విధంగా తీర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున, సీపీఐ నాయకులు తిరుమలయ్య, వై వెంకట శివయ్య, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా దేవుని కార్యక్రమాలు నిర్వహించుకోవాలి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి



దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట. నాదెండ్ల జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు అందరు కలిసికట్టుగా దేవుని కార్యక్రమాలు నిర్వహించుకోవాలని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.నాదెండ్ల మండలంలోని సాతులూరు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయం వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా.. రాజకీయాలు ఎన్నికల ఒకరోజు మాత్రమే అని, అందరు కలిసి ఉంటేనే గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ప్రతిపాటి తెలిపారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాలయం ముఖద్వారం వద్ద పుల్లారావుకి ఆలయ కమిటీ పూజారులు, పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్తిపాటి పుల్లారావు, మండల పార్టీ అధ్యక్షులు బండారు పల్లి సత్యనారాయణ, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్మోహన్ ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.పలువురు దంపతులు స్వామివారికి శాంతి కళ్యాణం జరిపించారు. సుమారు 5000 మందికి అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, గట్టినేని రమేష్,కమ్మ పెద్ద శ్రీనివాసరావు, శివ నాగేశ్వరావు, రాధాకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, సత్యనారాయణ, సాంబశివరావు, శివ నాగేశ్వరావు, బయన వెంకట శ్రీనివాసరావు, శివ కోటేశ్వరరావు, నార్నె శ్రీనివాసరావు, జంపని వీర వసంతరావు, నార్నె శరభయ్య, కమ్మ చిన్న శ్రీనివాసరావు, చుండు అనిల్, వజ్జ నరేష్, తదితరులు ఉన్నారు.

## చారిత్రక కొండవీడులో బుధవారం నాడు యోగా మహోత్సవం

పాల్గొననున్న జిల్లా కలెక్టర్. అరుణ్ బాబు.ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితర జిల్లా అధికారులు





**చిలకలూరిపేట జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** యడ్లపాడు మండలంలోని చారిత్రక కొండవీడుకోటలో బుధవారం యోగాంధ్ర కార్యక్రమం అధికారులు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని (జూన్ 21) పురస్కరించుకుని శారీరక, మానసిక ఆరోగ్యానికి దివ్య ఔషధమైన యోగా ప్రాధాన్యత క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ తెలిసేలా జిల్లా అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రచించారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర %-% 2025 పేరుతో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని 100 ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో, చారిత్రక ప్రాంతాల్లో యోగా ప్రచారాన్ని కొనసాగిస్తున్న ప్రభుత్వం, ప్రజల్లో ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లా అధికారులు పిల్లల నుంచి వృద్ధుల వరకు అవగాహన కల్పిస్తూ..జిల్లా వ్యాప్తంగా యోగాపై వివిధ రకాల పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రతిమండలానికి ముగ్గురు చొప్పున విద్యార్థులకు జిల్లాస్థాయిలో యోగాసాధనపై పోటీలు జరిగాయి. తాజాగా పల్నాడు జిల్లాలోని చారిత్రక కొండవీడుకోట వేదికగా బుధవారం ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇప్పటికే కోటప్పకొండ, నాగార్జునసాగర్‌లలో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించగా, తాజాగా కొండవీడుకోట ఘాట్‌రోడ్డు ప్రారంభంలోని చెక్‌పోస్టు వద్ద ఉదయం 6 గంటల నుంచి గంటన్నరపాటు యోగా ప్రదర్శన జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖతో పాటు టూరిజం, అటవీ, వైద్యారోగ్య, పంచాయతీరాజ్, రెవెన్యూ, ఐసీడీఎస్ వంటి వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు. యోగాభ్యాసం ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై వారు ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. అనంతరం ప్రాథమిక యోగాసనాల ప్రదర్శన చేపడతారు. పల్నాడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో టూరిజం, అటవీశాఖల పర్యవేక్షణలో పలుశాఖల సమన్వయంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకష్ణదేవరాయులు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, డ్వాక్రా సంఘాల మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. దీంతో ఘాట్‌రోడ్డు ప్రాంతంలో యోగాభ్యాసానికి వేదిక, కార్యక్రమానికి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను శుభ్రం చేయించి సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఆహ్లాద వాతావరణంలో ప్రజల్లో ఆరోగ్యచేతన పెంపొందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వేలాదిమంది ప్రజలను ఈ కార్యక్రమానికి సమీకరించ నున్నారు. జిల్లాలో చివరిగా ఈనెల 18వ తేదీన అమరావతిలోని జ్ఞానబుద్ధ ప్రాంతంలో నిర్వహించనున్నారు.

## ఎమ్మార్పీఎస్ ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేయాలి



జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ

**యర్రగొండపాలెం జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మార్పీఎస్ ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జిగా వ్యవహరిస్తున్న సొట్ట నరేంద్రబాబు మాదిగలకు పిలుపునిచ్చారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ స్థాయి ప్రధాన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరేంద్రబాబు మాదిగ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మండలాల ఇన్చార్జులు. కోఆర్డినేటర్లను నియమించడం. హర్షణీయమన్నారు. నూతనంగా నియమితులైన వారు కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు 15 రోజులు గడువు విధించారు. ప్రజలలో సంఘటిత చైతన్యం పెంపొందించే దిశగా పనిచేయాలని చెప్పారు. ఇంకా గ్రామ స్థాయిలో ఉద్యమ ఆవశ్యకత గురించి వివరించారు. సమన్వయంతో ముందుకు వెళ్లే దిశగా నేతలు స్పష్టమైన కార్యాచరణను ప్రారంభించాలని చెప్పారు. సామాజిక న్యాయం, రాజకీయ న్యాయం కోసం మాదిగ సామాజిక వర్గం ఆత్మగౌరవ పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని తెలిపారు. నిర్మాణాత్మక కార్యకలాపాలకు పునాది వేయడం, గ్రామ స్థాయిలో చైతన్య కార్యక్రమాలను నిర్వహించేందుకు పటిష్ట వ్యూహరచనను ప్రారంభించడం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చేదురి అశోక్, ఎంఈఎస్ నాయకులు చేదురి వెంకటేష్, కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దాసు, సింగా ప్రసాద్. సింగా భూషణ్, కిరణ్, చేదురి గంగయ్య, దాను, నెహెమ్యా, ఐజాక్, వెంకట్, కన్న, నిరంజన్ రావు, పల్లె జాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నిరసన ర్యాలీ...!!

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని సమర్థించే సాక్ష్య యాజమాన్యం భారతి రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలి






**చిలకలూరిపేట జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** అమరావతి రాజధాని ప్రాంత మహిళల పట్ల ఇటీవల ఒక ప్రముఖ ఛానెల్ నందు కొంత మంది వ్యక్తులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ,నేడు స్థానిక మహిళా సంఘాలు, యువజన సంఘాలు మరియు సామాజిక కార్యకర్తలు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ ఎన్.అర్.టి.సెంటర్ లో ఉన్న రైతు బజార్ వద్ద ప్రారంభమై, గడియారం స్తంభం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్నవారు ప్లే కార్డులు పట్టుకొని "మహిళలపై దుర్మార్గపు వ్యాఖ్యలు తక్షణం ఆపాలి", "సమాజం మహిళలను గౌరవించాలి" అనే నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ,మహిళల గౌరవానికి భంగం కలిగించే ఇటువంటి వ్యాఖ్యలు క్షమార్హం కాదని,ఇటువంటి వ్యాఖ్యలను,సహించేది లేదని స్పష్టం చేశారు.మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాక, మొత్తం సమాజాన్ని తక్కువగా చూపే చర్య" అని పేర్కొన్నారు. ఈ దుర్మార్గపు వ్యాఖ్యలు చేసిన వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తగిన చర్యలు తీసుకోవాలి . మహిళలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన వారిని సమర్ధించిన సజ్జల రామకృష్ణ రెడ్డి, ఛానెల్ నిర్వాహకురాలు అయిన భారతి రెడ్డి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, భారతి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్ అనే తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడి పై నిమిషాలలో చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని చూసి సాక్షి యాజమాన్యం సిగ్గు తెచ్చుకోవాలని, మహిళలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన వారిని ఇంకా కాపాడుతున్న సాక్షి యాజమాన్యం భారతి రెడ్డి ఒక్క సారి వారు చేస్తున్న చర్యలపై పునరాలోచించుకోవాలని తెలిపారు.మహిళల పై ఇంకోసారి తప్పుడు వ్యాఖ్యలు చేయాలి అంటే భయపడే విధంగా చట్టాలు మరింత కఠినతరం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు, మహిళా సంఘాల వారు, నాయకులు,తెలుగు యువత, టి. ఎన్ . ఎస్.ఎఫ్.నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో సంగుపాలెం జట్టు

ట్రోఫి కైవసం డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్న మెంట్ పోటీలు





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ పుట్టినరోజు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలంలోని సంగుపాలెం గ్రామంలో తెలుగు దేశం పార్టీ మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్న మెంట్ పోటీలు నిర్వహించగా బాపట్ల జిల్లాలోని వివిధ గ్రామాలనుండి క్రికెట్ జట్లు తలపడ్డాయి క్రికెట్ టోర్న మెంట్ ఫైనల్ మ్యాచ్ యాజలి – సంగుపాలెం జట్టుల మధ్య హోరా హోరి గా జరిగింది. ఈ పోరులో సంగుపాలెం జట్టు విజయం సాధించింది. కెప్టెన్గా వ్యవహరించిన బర్మా జాన్ బాబుకు ట్రోఫిని అందజేశారు. హ్యాట్రిక్ వికెట్లు సాధించిన వడ్లమూడి చిట్టిబాబును మాన్ ఆఫ్ ది మ్యాచ్గా ప్రకటించారు. బహుమతులను ప్రధాన కార్యక్రమంలో మండల పార్టీ మండల టీడీపీ సీనియర్ నాయకులు యల్.వెంకటపతి రాజు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాంబమూర్తి రాజు, పార్టీ సీనియర్ నాయకులు మురళి రాజు దీనబాబు, మంతెనవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మురళి, మహిళా కమిటీ మెంబెర్ సరోజినీ, క్రికెట్ క్రీడా అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఇంచార్జిగా నియమితులైన జరిపేటి జైపాల్..



**రంగారెడ్డి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర ఎం బీ సీ చైర్మన్ జెరిపేటి జైపాల్ మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చెల్ల నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

# రైతులను ముంచెత్తుతున్న నకిలీ,నాసిరకం పెస్టిసైడ్...?

కుదేలైన వ్యవసాయ రంగం

అధికారుల దాడులు బేఖాతర్....?

ఈ సీజన్‌లోనే రూ.లెక్కకు మించి కోట్ల విలువైన నకిలీ విత్తనాలు..?

తాజాగా ప్రభుత్వానికి ఇంత,జరుగుతున్న,వ్యవసాయ శాఖ నివేదిక ఇచ్చేనా...

వరి,పత్తి,మొక్కజొన్న,కల్తీ క్రిమిసంహారక ఖరీదైన వాటి తోనే అక్రమ వ్యాపారం....?

కొన్నిచోట్ల లూజ్‌లో కొన్నిచోట్ల రీసైక్లింగ్‌తో మోసం..?

అక్రమ దందాకు అధికారుల రాజకీయ నేతల సహకారం ఉందా....?

అధిక లాభాల కోసం రైతులను మోసం చేస్తున్న వ్యాపారులు..?

నిఘా లోపించిన వ్యవసాయ శాఖ..?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్ లో వరి పంటపై అన్నదాతలు రకరకాల మందులను పిచికారి చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులే బిత్తర పోయే విధంగా రకరకాల మందులను దళారులను నమ్మి గంట ముందు, మోగి పురుగు సంబంధించిన మందులు, పచ్చదనం వచ్చే విధంగా పిచికారి చేయాలని అనేక రకాల పెస్టిసైడ్ కంపెనీలు వారి స్వార్ధం కోసం రైతులను నట్టేట ముంచుతున్నారు. అనడంలో సందేహం లేదు..? ఈ రబీ సీజన్లో వాతావరణం కారణంగా వరి పై పలు రకాలు చీడపీడలు ఆశించడం జరిగింది. దీని అలుసుగా చేసుకున్న కొందరు దళారులు వ్యాపారులు సిండికేట్ గా చీకటి వ్యాపారాన్ని మొదలుపెట్టారు.? జిల్లాలో నిషేధిత క్రిమిసంహారక మందుల అమ్మకాలు జోరుగా సాగుతున్నయా...?, ఎప్పటి కప్పుడు తనిఖీలు నిర్వహించి నిషేధిత మందుల విక్రయాలకు

### అడ్డుకట్ట వేసేది ఎప్పుడో...?

వ్యవసాయశాఖాధికారులుజి చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే,ఆరోపణలు ఉన్నాయి.? నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ యంత్రాంగం అంటున్న మాట ఎంత తవరకు వాస్తవం..? టాస్క్‌ఫోర్స్ అధికారుల బృందం విస్తృతంగా పర్యటించి విత్తనాలు,ఎరువుల షాపులను తనిఖీ చేసింది, ఎంత వరకు వాస్తవం, ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సూచించే మార్గదర్శకాలు అధికృత డీలర్లకు సూచించే నియమాల ను సారం, రైతులు కొనుగోలు చేసిన వస్తువుకు దుకాణదారులు రసీదులు ఇవ్వాలని,ఆదేశించారు.అధీకృత డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.షాపుల యజమానులు తప్పనిసరిగా రికార్డులునిర్వహించాలి. షాపులకు లైసెన్స్ కలిగి ఉండాలని, స్టాక్ పాయింట్స్ వివరాలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉంటుంది. బిల్ బుక్స్, గోదాముల్లో నిల్వలను పేర్కొనల్సి ఉంటుంది.

### ఇంతవరకు చెప్పేది వాస్తవమే,ఆచరణలో..?

వివిధ పంటల్లో తెగుళ్ల నివారణకు నిషేధిత బయో క్రిమిసంహారక మందులతో పాటు పత్తి పంట కలుపు నివారణకు ఉపయోగించే గ్లైఫోసెట్ క్రిమిసంహారక మందులను విక్రయిస్తున్నారు. ఈ మందులు మహారాష్ట్ర, హైదరాబాద్‌ల నుంచి సరఫరా అవుతున్నాయని, కొందరు మేధావుల



సమాచారం..?

### తెగుళ్ల నివారణకు

వరి, కంది, మొక్కజొన్న, పత్తి, తదితర పంటలకు పచ్చ పురుగు, లద్దె పురుగుల వల్ల సోకే తెగుళ్ల నివారణకు బయో క్రిమిసంహారక మందులను రైతులు వాడుతున్నారు. ఈ మందుల తయారీలో ఎక్కువ మోతాదులో కెమికల్స్ కలుపుతుండడంతో పంటలపై పిచికారీ చేసినప్పుడు పురుగులు త్వరితగతిన చనిపోతుండడంతో వాటిని రైతులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఈ మందులకు ప్రభుత్వం ఇంత వరకు అనుమతి ఇవ్వలేదు.? ఈ మందులను తయారు చేస్తున్న వివిధ కంపెనీలు ఆ డబ్బాలపై ఏయే కెమికల్స్ ఎంత మోతాదులో కలిపారు, తదితర వివరాలను పేర్కొనక పోవడంతో ప్రభుత్వం వీటికి అనుమతులు ఇవ్వడం లేదు. దీంతో కొన్ని కంపెనీలు కోర్టు ద్వారా స్టేలు తెచ్చుకుని విక్రయిస్తున్నాయి. కోర్టు నుంచి స్టే తెచ్చుకున్న కంపెనీల పేరిట కొందరు, ఎలాంటి స్టే లేకుండా మరికొన్ని కంపెనీల వారు బయో క్రిమిసంహారక మందులను తయారుచేసి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటి వాడకం వల్ల పంట ఉత్పత్తులు విషతుల్యం కావడంతోపాటు భూసారం కూడా దెబ్బతింటుందని తెలిసినా, వ్యాపారులు ఈ మందుల వాడకంపై రైతులను ప్రోత్సహిస్తున్నారు. వీటిని గుట్టుగా తయారుచేస్తున్న వివిధ కంపెనీలు నేరుగా పెస్టిసైడ్స్ వ్యాపారులకు సరఫరా చేస్తున్నాయి. 250 మిల్లీలీటర్ల మందు బాటిల్‌ను తయారీదారులు 400 నుంచి 450 రూపాయలకు వ్యాపారులకు,విక్రయిస్తున్నారు. వ్యాపారులు 800 నుంచి 850 రూపాయలకు రైతులకు విక్రయిస్తున్నారని తెలుస్తున్నది. ఈ మందు అమ్మకాల వల్ల వ్యాపారులకు 40 నుంచి 50 శాతం వరకు లాభాలు వస్తుండడంతో ఈ విక్రయాలను ప్రోత్సహిస్తున్నారని సమాచారం..? వీటి ద్వారా లాభాలు ఎక్కువగా రావడంతో పాటు ఈ మందుల వాడకం వల్ల తెగుళ్లు పోతున్నాయని భావిస్తున్న రైతులు వాటిని వాడుతున్నట్లుగా తెలుస్తున్నది.

### నిఘా కరువు జిల్లాలో అధికారులు ఉన్నట్లా లేనట్టా...?

ఈ మందులను పరిశీలించేందుకు ల్యాబ్‌లు కూడా లేకపోవడం గమనార్హం. తయారీదారులు మందు డబ్బాలపై ముద్రిస్తున్న చిరునామాలో వాటిని తయారుచేయకుండా మరొక చోట గుట్టుగా తయారుచేస్తున్నారని సమాచారం...? ఈ మందులు హైదరాబాద్ శివారు ప్రాంతాలతో పాటు మహారాష్ట్రలో తయారుచేస్తున్నారని నిఘా వర్గాల సమాచారం...?

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సప్లై......!

తదితర ప్రాంతాల్లో వ్యాపారులు అధికంగా విక్రయిస్తున్నారు. వీటి అమ్మకాలతో మిగతా క్రిమిసంహారక మందుల అమ్మకాలు తగ్గిపోయాయి. వీటిని అమ్మకూడదని తెలిసినా కూడా వ్యవసాయ శాఖ అధికారుల అండదండలతో గుట్టుగా విక్రయిస్తున్నారని,తెలుస్తున్నది.నిషేధించిన గ్లైఫోసెట్ మందును పలు ప్రాంతలలో పత్తి పంటలో కలుపు నివారణ కోసం అధికంగా వాడుతున్నారు. గత ఏడాది పలువురు వ్యాపారుల వద్ద వీటిని వ్యవసాయ శాఖాధికారులు పట్టుకుని కేసులు నమోదు చేశారు.

### సీజన్ ప్రారంభంలో హడావుడి

వ్యవసాయ శాఖాధికారులు, పెస్టిసైడ్స్ షాపులను తనిఖీ చేయడం లేదు...? క్షేత్ర స్థాయిలో రైతులు తెగుళ్ల నివారణకు ఏయే రకం మందులను వాడుతున్నారో విచారణ జరిపితే నిషేధిత మందులు ఎవరు విక్రయిస్తున్నారో




తా లి సే స



అవకాశాలున్నప్పటికీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ శాఖాధికారులు ముమ్మరంగా తనిఖీలు చేసి నిషేధిత మందుల విక్రయాలను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు...!

### ఇక నకిలీకి చెక్ ఇలా..!

విత్తనాలు,ఎరువుల సరఫరాపై సర్కారు కీలక నిర్ణయం ఆన్‌లైన్‌లోనే క్రయ విక్రయాలు ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించిన వ్యవసాయ శాఖ,సీజన్‌లో కృత్రిమ కొరతకు అడ్డుకట్ట కల్తీ విత్తనాలు అమ్ముతూ పట్టుబడితే డీలర్ల లైసెన్స్ రద్దు,నాసిరకం సరఫరా చేసే అక్రమార్కులపై పోలీస్ శాఖ నిఘా,పీడీ యాక్ట్ నమోదుకూ సన్నద్ధం,చేయాలి. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టి సొమ్ము చేసుకోవాలనుకునే వారికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో మాదిరిగా మూస పద్ధతిలో విత్తనాల క్రయవిక్రయాలు చేపట్టే విధానానికి ముగింపు పలకాలి.లైసెన్సు కలిగిన డీలర్లు మాత్రమే ఇక నుంచి విత్తనాలు, ఎరువులు విక్రయించాల్సి ఉండాలి. ఇందుకోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్‌ను రూపొందించింది. దీనిద్వారా విత్తనాలు, ఎరువుల కొరతకు చెక్ పడనుండగా,నకిలీల బెడద తప్పనుంది. మరోవైపు నకిలీ విత్తనాల రవాణాపై పోలీస్ శాఖ సీరియస్‌గా దృష్టిపెట్టలి. అక్రమార్కులపై చర్యలకు రంగం సిద్ధం చేయాలి...!

### నకిలీని అరికట్టే విధానం...

నకిలీ ఎరువులు, విత్తనాలు అన్నదాతను ఏటా ముంచుతున్నాయి. అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా నకిలీలకు అడ్డుకట పడడం లేదు. దీన్ని సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను నిలువరించేందుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. ఇది సమర్థవంతంగా అమలైతే రైతులకు నకిలీ విత్తనాల బెడద తప్పుతుంది. ఈ వానకాలం సీజన్ నుంచే కొత్త విధానం అమలుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాల్లో డీలర్లతో,వ్యవసాయాధికారులు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. కాగా, జిల్లా సీడ్ లైసెన్స్ ద్వారా రిజిస్టర్ అయిన డీలర్లు ఇకపై ఈ సైట్ ద్వారా మాత్రమే క్రయవిక్రయాలు జరుపాల్సి ఉంటుంది. ప్రైవేట్ విత్తన డీలర్లు కూడా ఈ సైట్ ద్వారానే విక్రయించాలి. ఆయా జిల్లాల్లో విత్తన డీలర్లకు ఇప్పటికే జిల్లా వ్యవసాయ శాఖ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ అందించింది. ప్రతి నెలా 1 నుంచి 5వ తేదీలోగా సదరు డీలర్ తాను కొనుగోలు చేసిన ఆయా కంపెనీల విత్తనాల వివరాలు, అమ్మకం, స్టాక్ వివరాలను ఈ సైట్‌లో నమోదు చేయాల్సి ఉండాలి.

### క్షేత్రస్థాయిలో నకిలీకి చెక్ పెట్టాలి

క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు నకిలీ విత్తనాలను గుర్తించి, వాటిని విక్రయించిన డీలర్ల పై సీడ్ యాక్ట్ 1966 ప్రకారం ఐపీసీ 420 కింద కేసులు నమోదు చేయాలి. ఇలాంటి సంఘటనలు తరచూ ఎక్కడో ఒక చోట జరుగుతుండడంతో దీనిని అరికట్టేందుకు నిఘాను ముమ్మరం చేయాలి. రాబోయే రోజుల్లో ఏ ఒక్క రైతుకూ విత్తన, ఎరువుల కొరత రాకుండా ఉండేందుకు తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సొసైటీలకు విత్తనాలను పంపిణీ చేసే ప్రక్రియ ప్రారంభమైంది.

### కృత్రిమ కొరతకు అడ్డుకట్ట

ప్రతిసారీ సీజన్ ప్రారంభం కాగానే కొందరు విత్తన డీలర్లు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న విత్తనాలను బ్లాక్ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొత్తగా ప్రవేశపెట్టిన ఈ వెబ్‌సైట్ ద్వారా కృత్రిమ కొరతకు అడ్డుకట్ట పడనుంది. ఒకవైపు రోజువారీ క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలను రికార్డులో నమోదు చేయడంతోపాటు ప్రతీ నెలా విధిగా విత్తన డీలర్లు ప్రత్యేకంగా రూపొందించిన సైట్‌లో అన్ని వివరాలను పొందుపర్చాల్సి ఉంటుంది. అధికారులు ఆకస్మిక తనిఖీలకు వచ్చినప్పుడు సదరు డీలర్ దగ్గర ఆన్‌లైన్‌లో పొందుపర్చిన విధంగానే స్టాక్ ఉండాలి. లేకుంటే సదరు డీలరుపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అలాగే నకిలీ విత్తనాలకు సైతం ఈ విధానంతో పూర్తిగా చెక్ పడనుంది. కేవలం ప్రభుత్వం ఆమోదించిన విత్తన కంపెనీల వివరాలను మాత్రమే ఈ వెబ్‌సైట్ తీసుకుంటుంది. అనుమతి లేని విత్తన కంపెనీల వివరాలను పొందుపర్చడానికి వీలుండదు. దీంతో సదరు విత్తన వ్యాపారి గోడౌన్‌లో, దుకాణాల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేసిన విత్తనాలను కాకుండా వేరే విత్తనాలను పెట్టడానికి వీలు లేదు. ఒక వేళ తనిఖీల సమయంలో అవి లభ్యమైతే డీలర్ లైసెన్స్ రద్దు చేయడంతోపాటు చట్టరీత్యా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

### ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలు అందించడం

కృత్రిమ కొరతకుతావులేకుండా చూడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ ముందస్తు చర్యలను చేపట్టింది. కాగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా మండలాల వ్యవసాయశాఖ అధికారులు, వారి పరిధిలోని విత్తన డీలర్లకు వెబ్‌సైట్ నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి.

### నాసిరకం'పైనా నజర్

వానకాలం సీజన్ సమీపిస్తుండడంతో నకిలీ విత్తనాల విక్రయదారులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించలి. జిల్లాలో సాగు సాగువిస్తీర్ణం పెరుగుతుండడాన్ని అక్రమార్కులు ఆసరాగా తీసుకుంటుండడంతో పోలీసులు,అప్రమత్త మవ్వాల. ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి నకిలీ విత్తనాలను తెస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు కార్యచరణ రూపొందించాలి. ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి లోని పలు ప్రాంతాలలో పెద్ద మొత్తంలో సరఫరా అవుతున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2022 లో 65 కేసులు నమోదు కాగా, 157 మందిపై ఎఫ్ఐఆర్ దాఖలయ్యింది. రూ.23.25 లక్షల విలువైన 1,193 కిలోల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.

### పీడీ యాక్టు నమోదు చేయాలి

ఫర్టిలైజర్ షాపుల్లో నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు గైసిల్ గడ్డి మందు విక్రయాలు జరిపినా, సరుకు అక్రమంగా రవాణా చేసినా వారిపై పీడీ యాక్టు నమోదు చేయాలి.ప్రభుత్వ నిబంధనలు, సూచనల ప్రకారం డీలర్లు విక్రయాలు కొనసాగించాలి. నకిలీ విత్తనాలు విక్రయించే వారి సమాచారం తెలిస్తే స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీసులకు తెలుపాలి. విత్తనాల మందులు, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా దృష్టి సాధించాలి.

## కామారెడ్డి జిల్లాలోని పలు రెస్టారెంట్లలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక దాడులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ ప్రతినిధి జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారులు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి, ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి.రోహిత్ రెడ్డి , ఎస్. శ్రీషిక ,పి.స్వాతి, ఎన్. జగన్నాథ్ లతో కూడిన బృందం సదాశివ నగర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో గల వైష్ణవి ఫ్లోర్ మిల్ ను ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు.పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో శనగ పిండిని, రాగి జొన్నపిండి ప్రాసెస్ చేయడం,కిటికీలకు మెష్ లేకపోవడం తయారు చేసినటువంటి పిండి బస్తాల పై ఈగలు ఉండటం గమనించారు.గోడలు పై కప్పు పై బూజుతో కూడిన దుమ్ము ధూళీలు ఉండడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం, తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడంతో నోటీసులు జారీ చేశారు. సుమారు 28 లక్షల ఐదువేల రూపాయల విలువ కలిగిన 42,500 కిలోల లేబుల్ , ఇతర ప్యాకింగ్ వివరాలు లేకుండా అనుమానాస్పదంగా ఉన్న శనగపప్పును సీజ్ చేయడం జరిగింది, అనుమానిత శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్లో గల ల్యాబ్ కి పంపడం జరిగింది. ఎఫ్ ఎస్ ఎస్ ఎస్ ఏ చట్టం 2006 ఉల్లంఘించినందుకు గాను వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం నోటీసులు జారీ చేయడం చేశారు. కామారెడ్డి మండలంలో గల ఎన్ హెచ్ 44 ఎన్ హెచ్ 7 రోడ్డుపై గల పర్ణిక ప్యాలెస్ , వైష్ణవి ఇంటర్నేషనల్ హోటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా వెజ్ అండ్ నాన్ వెజ్, ఉడికినవి , పచ్చివి అన్నీ ఒకే రిఫ్రిజిరేటర్లలో కలిపి ఉంచడం, అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం జరిగింది. ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె , దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ , హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. అధికంగా పలుమార్లు వేడి చేసిన వంట నూనెను ఆహార పదార్థాలలో వాడుతుండడం గుర్తించడం జరిగింది. పర్ణిక ప్యాలెస్ హోటల్ లో గల స్టోర్ రూమ్ నందు సుమారు 45 వేల రూపాయల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన ముడి సరుకులు, ఎగ్ ఫ్రైడ్ అయినటువంటి తేనె, ఫ్రూట్ పుల్ప్ , పురుగులతో కూడినటువంటి బియ్యం,మిల్ మేకర్, ధనియా పొడి, ఇతర పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హోటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. ఎన్ హెచ్ 7 రోడ్ లో గల వైష్ణవి ఇంటర్నేషనల్ బార్ అండ్ రెస్టారెంట్ హోటల్లో సుమారు 17వేల రూపాయల విలువగల 40 కిలోల నిల్వ ఉంచిన దుర్వాసనతో కూడినటువంటి మాంసము, 10 కిలోల గోధుమపిండి , పది కిలోల ప్రాన్స్ ను, ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు వారికి నోటీసులు జారీ చేయడం చేశారు.నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి , టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది,అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ఆరోగ్యానికి యోగా దివ్యౌషధం

నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు





**కర్నూలు కార్పొరేషన్ జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన దివ్య ఔషధమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు తెలిపారు. మంగళవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా–ఖజానా వద్ద 'స్ట్రీట్ యోగా' కార్యక్రమానికి ఆయన హాజరై, ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలను నిత్యం ఆచరించాలన్నారు. ప్రజలకు యోగాపై మరింత అవగాహన కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నగరంలో ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నగర ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోచ్‌లు అవినాష్ శెట్టి, మునిస్వామి, అక్షర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యా వ్యాపారులతో కుమ్మక్కైన విద్యాశాఖ అధికారులు

పర్యవేక్షణ నిల్... కమిషన్లు ఫుల్


పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు

ఎస్ ఎం డి.రఫీ




**కర్నూలు విద్య జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ ముగించుకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి .రఫీ అన్నారు. నంద్యాల పట్టణం లో పి డి యస్ యూ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో దశాలి వారిగా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పిడి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహీద్,జిల్లా నాయకులు. మధు,వినోద్, కిరణ్,బాలాజీ,కిరణ్,నాయక్,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# జాయ సేనాపతి.. చారిత్రక కాల్పనిక నవల



కాకతీయ రాజధానిలో తిరుగుబాటు! సూత్రధారి మురారిదేవుడు!! తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు జాయసేనాపతి. తన బొందిలో ప్రాణం ఉండగా గణపతిదేవుని మాటకు ఎదురు ఎవ్వరు చెప్పినా బతకనివ్వనని తీర్మానించుకున్నాడు. పౌరులందరినీ ఏకం చేసి.. రాతికోట మహాద్వారం వద్దకు చేరుకున్నాడు. అక్కడున్న మురారిదేవుడు.. జాయసేనాపతిని, ఆయన వెంట ఉన్న పౌరసైన్యాన్ని చూసి తత్తరపడ్డాడు. రెండు చేతులతో కరవాలాన్ని గట్టిగా బిగించి పట్టుకున్నాడు జాయసేనాపతి. 'కాకతీయ సామ్రాజ్యంలో పుట్టిన కలుపుమొక్కను తొలగించాల్సిందే!' జీవితంలో తొలిసారి తనవారిపై.. తను ఎత్తుకుపెంచిన మేనల్లుడిపై కత్తి దూయక తప్పలేదు జాయసేనాపతికి. జాయప, మురారి.. ఇద్దరూ కత్తులతో తలపడ్డారు. ద్వారం లోపల జాయపుడు మురారితో యుద్ధం.. ద్వారం బయట రుద్రమ, మురారి సేనానులతో యుద్ధం. ప్రజలు నిబిడాశ్చర్యంతో మేనమామ, మేనల్లుళ్ల యుద్ధాన్ని చూస్తున్నారు. నాట్యకళ, యుద్ధకళ సమపాళ్లలో రంగరించిన డబ్భై ఐదేళ్ల జాయసేనాపతి మహా కౌశలం.. దుర్మార్గమూ, అర్హతలేని సింహాసనం కోసం అర్రులు చాస్తున్న కుటిలత్వమూ కలబోసిన మురారి కౌశలం ముందు గెలవలేకపోతోంది. హరిహరుణ్ని చంపిన ఉద్రేకంలో ఉన్న పురజనులు ఉద్వేగంతో మామ అల్లుళ్ల యుద్ధాన్ని ఉత్కంఠతో చూస్తున్నారు. అవతల రుద్రమ యుద్ధం.. ఇవతల జాయసేనాపతి యుద్ధం.. న్యాయంకోసం.. నీతి కోసం.. కాకతీయ సామ్రాజ్యం కోసం. పోరాడుతున్న వృద్ధ సింహం జాయసేనాపతి.. యువ దుర్మార్గం మురారిదేవుని ముందు నిలబడలేకున్నాడు. అంతా గమనిస్తున్న ప్రజలు అరిచారు. "జాయసేనాపతి.. రక్షించు.. కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు!" "రుద్రమదేవిని రక్షించు.." "గణపతిదేవుణ్ని రక్షించు.." "కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు" "ఆంధ్ర సామ్రాజ్యాన్ని రక్షించు" "తెలుగు సామ్రాజ్యాన్ని రక్షించు" మళ్లీ మళ్లీ అదే హోరు.. అదే పిలుపు.. ముక్తకంఠంతో.. దిక్కులు పిక్కటిల్లేలా.. ప్రజల నినాదాలు ఇస్తున్న శక్తితో ఓపిక తెచ్చుకుని వేగంగా కత్తి తిప్పుతున్నాడు జాయసేనాపతి. అప్పటికే తన కరవాలంతో ఆయన మీదికి దగ్గరగా వచ్చాడు మురారి. జాయపునికి శక్తి సరిపోవడం లేదు. పైచేయి సాధిస్తున్నాడు మురారి.. ఏదైనా చేయాలి.. హరహర మహాదేవ.. నటరాజా.. కరుణించు! హఠాత్తుగా ఏదో కొత్త శక్తి ఆవహించినట్లు చటుక్కున నడికట్టులో ఉన్న చురికను మరోచేతితో తీసి.. లిప్తపాటులో మురారి గుండెల్లో పొడిచాడు జాయపుడు. చివ్వున పొంగుతోంది రక్తం. మురారితోపాటు రక్తసిక్తం అయిపోతోంది జాయపుని శరీరం. ఏదో అయిపోతోందని.. ప్రాణాలు తనను వదలిపోతున్నట్లు గుర్తించాడు మురారి. గజగజ వణుకుతున్న చేతులను ఓపిక కూడదీసుకుని రెండు చేతులతో ఖడ్గం పట్టి ఎత్తి జాయసేనాపతి మీదికి ప్రహారం చేశాడు. అది తగలకముందే తప్పుకొని కరవాలంతో లాఘవంగా మురారి డొక్కలో గుచ్చాడు జాయపుడు. గుండెలోంచి, కడుపులోంచి ఉవ్వెత్తున రక్తం ఉబుకుతుంటే.. మురారి శరీరం నిలబడలేక తూలి, వణుకుతూ కూలిపోయింది. రెండు మూడు లిప్తలు గిలగిల కొట్టుకుని అచేతనమయ్యింది. పౌరులు వేగంగాపోయి కోట ప్రధాన ద్వారం తీశారు. పూర్తి రక్తసిక్తమైన శరీరంతో తడిసి కరవాలం పట్టి నిలబడి ఉంది రుద్రమదేవి! చుట్టూ పది పదిహేను శవాలు!! మహాద్వారం అవతల రుద్రమ.. ఇవతల జాయసేనాపతి!! శత్రువుల రక్తంతో తడిసి రొప్పుతున్న శరీరాలు.. ఒకరినొకరు చూసుకుని విజయచిహ్నంగా కత్తులు ఎత్తి పట్టారు. జనులు జయజయధ్వానాలు చేశారు. జనం ప్రవాహంలా పరుగుపరుగున వస్తున్నారు. కొందరు పిడికిళ్లు పట్టి రుద్రమదేవి వైపుగా పోతూ జయజయధ్వానాలు చేస్తున్నారు. ఆంధ్రనగరి సింహద్వారం వద్ద పిడికిళ్లు గాలితో ఎగసిపడుతుండగా.. కాకతీయ ప్రజానీకపు సింహనాదాలు మారుమోగుతున్నాయి. "కాకతీయ సామ్రాజ్యానికి.. జై..' "తెలుగు రాజ్యానికి.. జయ జయ.." "ఆంధ్ర నగరి.. జయ జయ జయ" అప్పటికి యుద్ధావేశం కొంత తగ్గింది. కాళ్ల వద్ద కింద పడి ఉన్న ముద్దుల మేనల్లుడి పార్థివ శరీరం చూడలేక కళ్లు మూసుకున్నాడు. మురారి ఊపిరి తీసిన చురకత్తిని బుగ్గకు ఆనించుకుని తలవొంచుకుని గుండెలు పగిలేలా ఏడుస్తున్నాడు మేనమామ జాయచోడ మహారాజు. రుద్రమదేవి పరుగున వచ్చి వచ్చి కత్తి పారవేసి జాయసేనాపతి కాళ్లపై పడిపోయింది రొప్పుతూ. ఆమె కన్నీరు ఆయన పాదాలను తడుపుతున్నాయి. "కాకతీయ యోధుడివి నువ్వే మామా.. నేను కాదు.. నువ్వే!!" గుండెలు పగిలేలా పెద్దపెట్టున ఏడుస్తున్నారు ఇద్దరూ.. వారితో గొంతు కలిపి ఏడుస్తోంది అనుమకొండ!! నిశ్శబ్దంగా ఉంది అంతఃపురం. విశాలమైన మందిరాలు విషాదంగా.. చెప్పలేని బాధ అంతటా వ్యాపించినట్లు.. లోలోపలి బడబాగ్ని ఏదో పెటిల్లున పగిలినట్లు.. వ్యాకులిత అంతరంగం కల్లోలితమవుతూ తల్లడిల్లిపోతున్నట్లు.. వేల శవాలు కాలుతున్న శ్మశానమేదో లోలోపల మండుతున్నట్లు.. మెల్లగా నిశ్శబ్దంగా లోపలికి వచ్చాడు జాయసేనాపతి. శరీరమంతా రక్తసిక్తం. చెయ్యరానిది చేసినట్లు.. రక్తంతో తడిసిన చేతులు, వేళ్లు వణుకుతున్నాయి. కాళ్లు స్వాధీనంలో లేవు. అయినా బలవంతంగా నడిచివచ్చినట్లు నిస్సత్తువగా కూలబడి తల్పం వైపు చూశాడు. కుడ్యానికి శరీరాన్ని ఆనించి శూన్యంలోకి చూస్తూ గణపతిదేవుడు. నిశ్శబ్దంగా పడుకుని ఊర్ధ్వముఖంగా చూస్తోన్న నారాంబ.. ఒక్కొక్క మాటే కూడబలుక్కుంటూ ఊపిరితో కలగలిసిన అక్క నారాంబ మాటలు.. "రా జాయా! అక్కడే ఆగిపోయావేం తమ్ముడా.. నా కొడుక్కి ఎవ్వరూ శిక్ష వెయ్యకూడదని.. వేస్తే నువ్వే వెయ్యి అన్నాను. నాకు గుర్తుంది జాయా.. గుర్తుంది. 'అక్కా! నీ ఆజ్ఞను పాటించి నీ కొడుక్కి శిక్షవేశాను అక్కా!' అని చెప్పడానికి వచ్చావేమో జాయా.. ఆ శిక్ష నాకు తెలిసింది. నాకు.. తెలి.." నారాంబ ఆఖరివాక్యం పూర్తవ్వలేదు. పూర్తి నిశ్శబ్దం. భర్త గణపతిదేవుడు, తమ్ముడు జాయసేనాపతి.. ఇద్దరూ కదలలేదు. తల్పం వంక తలతిప్పి చూడలేదు. ఎవరికి వారు కుమిలికుమిలి ఏడుస్తున్న శబ్దం.. వారిద్దరికీ తప్ప మరొకరికి వినిపించడం లేదు. అన్నిటికంటే కాలం గొప్పది. దానికి విజయాలు అపజయాలు ఒక్కటే.. అన్నిటికీ మరపు అనే మందు పూసి ఊరడిస్తుంది. మురారి చేసిన రాజ్యద్రోహం, తన చేతులతో ఎత్తుకుని పెంచిన తన మేనల్లుడిని కాకతీయ రాజ్యం కోసం స్వహస్తాలతో ఆంధ్రనగరి ప్రధానద్వారం వద్ద పొడిచి చంపిన జాయసేనాపతి మహోన్నత త్యాగం.. చివరికి.. కేతకిపురం వద్ద తనపై దాడి చేసిన దుండగులతో పోరాడుతూ వచ్చి అనుమకొండ కోట మహాద్వారం బయట రాణి రుద్రమ మట్టుపెట్టడం.. గర్భశోకంతో నారాంబ మరణం.. అన్నీ కాలం రెక్కల కింద ముడుచుకుంటున్న వేళ.. రుద్రమదేవికి అధికారికంగా పట్టాభిషేకం నిర్వహించాలని గణపతిదేవుడు నిర్ణయించాడు. ఈసారి కూడా రుద్రమ అంగీకరించలేదు. "ఇంతకాలం నేను సింహాసనంపై కూర్చునే యుద్ధాలు చెయ్యలేదు. పరిపాలన చెయ్యలేదు. ఇప్పుడు మాత్రం సింహాసనం అవసరమా తండ్రీ.." "నిజమే బిడ్డా! స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని మా అశక్తతను ఆ రుద్రదేవుడు కోపగించుకున్నాడేమో. ఇన్ని ఘోరాలు మేము బతికి ఉండగానే చూశాం తల్లీ. చాలమ్మా.. ఇక చాలు. ఈ ఘోరాలు ఇక చాలు!" అంతకుమించి ఏమీ అనలేక పోయాడు. వారసత్వ పోరులో మురారిదేవుడు మరణించడం తెలిసి తీవ్రంగా బాధపడ్డవాడు దేవగిరి మహాదేవుడు! కాకతీయ సామ్రాజ్య నాశనాన్ని నరనరానా కోరుకునే ఆగర్భశత్రువు దేవగిరి మహాదేవుడు! ముత్తుకూరు యుద్ధంలో గెలిచినా కూడా రాణిరుద్రమ బతికే ఉండటం.. తమ విజయానికి సహకరించిన ప్రాణమిత్రుడు మురారిదేవుడు మరణించడం.. మహాదేవుడు భరించలేకపోతున్నాడు. ఏది ఏమైనా ఆమెను తుదముట్టించాలని.. కాకతీయ రాజధాని అనుమకొండపై దండెత్తి వస్తున్నాడు. కనీస సంధివిగ్రహ మర్యాదలను కూడా తోసిరాజని మహాసైనిక పారావారంతో బయలుదేరాడు. అనుమకొండ కోటపైకి సరాసరి దాడి చేయడానికి కదలి వస్తున్నాడు. వేగులు చెప్పిన సమాచారంతో రాణి రుద్రమ కూడా అందుకు సంతోషించింది.

# పాకెట్ పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు









**కర్నూలు కార్పొరేషన్ జూన్ 10 (అఖండ భూమి న్యూస్):** నగరంలోని ఆనంద్ థియేటర్ సమీపంలోని హంద్రీ నది ఒడ్డున డంప్ తొలగించి నిర్మిస్తున్న పాకెట్ పార్కు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాకెట్ పార్కు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, హంద్రీ నది ఒడ్డున ఉన్న డంప్ తొలగించామని,ఆ స్థానం రూ.10 లక్షలతో పాకెట్ పార్కు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఫెన్సింగ్, గ్రావెల్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, పచ్చదనం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా అంతకుముందు కమిషనర్.. వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిష్కార పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈలు కృష్ణలత, గంగాధర్, టిపిఈలు మహేష్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేకమైన జనాభా నిర్వహణ విధానం రూపొందించేందుకు సర్వే

ప్రజాభిప్రాయం ప్రతిబింబించే విధంగా సర్వే ను నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






**కర్నూలు కలెక్టరేట్ జూన్ 10 (అఖండ భూమి) :** భవిష్యత్తు తరాలకు మంచి సమాజాన్ని అందించేందుకు ప్రత్యేకమైన జనాభా నిర్వహణ విధానం రూపొందించేందుకు సర్వే నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జనాభా నిర్వహణ విధానం (పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ - 2025) పై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, స్టాటిస్టికల్ ఆఫీసర్ల తో కలెక్టర్ అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా నిర్వహణ విధానం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ పేపర్ ను విడుదల చేయడం జరిగిందన్నారు... జనాభా గణనీయంగా తగ్గుముఖం పట్టే ట్రెండ్ లో ఉందని, అందువల్ల ముఖ్యమంత్రి ముందు చూపుతో మేలుకొలుపు లాగా ఈ కార్యక్రమం తీసుకొని వచ్చారన్నారు.. సాధారణంగా జనాభా పెరగడానికి గాని లేదంటే తగ్గడానికి గాని వివిధ రకాల కారణాలు ఉంటాయన్నారు.. 2025 సంవత్సరంలో భారతదేశంలో 141 కోట్ల జనాభా ఉందని, ఇదే బర్త్ రేట్ తో కొనసాగినట్లయితే 2061 సంవత్సరంలో 165 కోట్ల జనాభా ఉందని, 2100 సంవత్సరం నాటికి 144 కోట్ల జనాభా కు వస్తుందన్నారు... పెళ్లి చేసుకోకుండా ఉండడం, 30 సంవత్సరాలు వయస్సు పైన పెళ్లి చేసుకోవడం, లైఫ్ ఎక్స్పెక్టెన్సీ పెరిగిపోవడం ఇందుకు కారణాలు అని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రాఫ్ట్ డాక్యుమెంటేషన్ లో ఇచ్చిన ఇండికేటర్ల ప్రకారం 2011 - 15 సంవత్సర కాలంలో జనాభా పెరుగుదల రేటు 7.1 శాతం ఉంటే 2031 - 35 కి 0.3 శాతం కి వస్తోందన్నారు... క్రూడ్ బర్త్ రేట్ ( ముడి జనన రేటు ) 2011 - 15 సంవత్సర కాలంలో క్రూడ్ బర్త్ రేట్ ( ముడి జనన రేటు ) 15.2 శాతం ఉంటే 2031 - 35 కి 9.9 శాతం కి వస్తోందన్నారు...2011 - 15 సంవత్సర కాలంలో మరణాల రేటు 7.8 శాతం ఉంటే, 2031 - 35 కి 9.5 శాతం కి వస్తోందన్నారు.. 2011 - 15 సంవత్సర కాలంలో సంతానోత్పత్తి రేటు 1.68 శాతం నుండి ఇప్పటికి 1.51 ఉందన్నారు..

**జనన రేటు తగ్గడం, పెళ్ళి చేసుకునే వయసు పెరగడం వల్ల జనాభా తగ్గిపోతోందన్నారు....**



ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా క్యూఆర్ కోడ్ ద్వారా 9 ప్రశ్నలు ఇవ్వడం జరిగిందని, వాటి ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించాలని కలెక్టర్ ఎంపీడివోలను ఆదేశించారు.. మండల స్థాయిలో సమావేశాలను నిర్వహించుకోవాలని కలెక్టర్ తెలిపారు..ప్రజాభిప్రాయం ప్రతిబింబించే విధంగా సర్వే ను నిర్వహించాలన్నారు.. నామ మాత్రానికి సర్వే మాత్రమే చేయకుండా మంచి జనాభా నిర్వహణ పాలసీ తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.. మంచి సూచనలు ఇచ్చిన వారికి అవార్డ్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి మాట్లాడుతూ... దాదాపు 40 సంవత్సరాల క్రిందట ప్రతి ఇంటిలో ఐదు నుండి పదిమంది సంతానం ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి కనపడటం లేదని తెలిపారు. ప్రస్తుతం ఫెర్టిలిటీ రేటు 1.8 ఉన్నదని కానీ ఉండాల్సింది 2.1 అని తెలిపారు. యువత తమ సంపాదన కొరకు, జీవితంలో స్థిరపడానికి వివాహాన్ని వాయిదా వేసుకోవడం లేదా ఆలస్యంగా చేసుకోవడం, ఆ తరువాత వివాహ వయసు 30 సంవత్సరాలు దాటటం వలన ఫర్టిలిటీ రేటు తగ్గిపోతూ ఉందని తెలిపారు. ఆ తర్వాత కూడా ఒకరికి మాత్రమే జన్మ నివ్వడం వంటి కారణాలవల్ల జనాభా పూర్తిగా తగ్గిపోతూ ఉందని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన తొమ్మిది ప్రశ్నలను మండలాలకు గ్రామాలకు చేరవేసి జనాభా నిర్వహణ విషయంపై ఎంపీడీవోల ద్వారా సరైన సమాధానం మరియు తగు సూచనలు మండల , గ్రామాల ప్రజల నుండి సేకరించుకుని ప్రభుత్వానికి నివేదించి జనాభా పెరుగుదలకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కర్నూలు మున్సిపల్ మిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ నాలుగు తరాలు ఉన్న కుటుంబ వ్యవస్థ వలన సమాజానికి చాలా మేలు జరుగుతుందని వ్యక్తం చేశారు. 1872 నుండి జనాభా లెక్కల సేకరణ జరుగుతూ ఉన్నదని 1951లో 36 కోట్లు గా ఉన్న భారతదేశ జనాభా ఇప్పుడు 2025 దాదాపు 140 కోట్లకు చేరుకున్నదని తెలుపుతూ, ఒకప్పుడు ప్రతి ఇంటిలో దాదాపు పది మంది సంతానం ఉండేవారని క్రమేపి ఐదు , మూడు , రెండు,ఒకటి గా మారి ఇప్పుడు పిల్లలే అవసరం లేదనే స్థాయికి యువత చేరుతూ ఉన్నదని ఇది సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు. వారు ఆ విధంగా ఆలోచనలను చేయకుండా వారికి అన్ని ప్రోత్సకాలు అందజేసి సంతాన అభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. అనంతరం ఇన్చార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిఎంఅండ్హెచ్ఓ శాంతి కళ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ హిమ ప్రభాకర్ రాజు, ఐ సి డి ఎస్ పిడి నిర్మల, సీఈఓ సెట్కూర్ వేణుగోపాల్ జనాభా నిర్వహణ విధానం పై ప్రసంగించారు.... సమావేశంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, మెప్మా పిడి నాగశివ లీల, టూరిజం అధికారి విజయ, తదితరులు పాల్గొన్నారు.

# కొణిదెల గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులతో రూ. 50 లక్షల ఆర్థిక సహాయం



నిర్మాణ పనులు నాణ్యతతో ు నాలుగు నెలల్లో

పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**నంద్యాలజూన్ 10 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండలంలో ఉన్న కొణిదెల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తన సొంత నిధుల నుంచి రూ. 50 లక్షల చెక్కును మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును జిల్లా రెవెన్యూ రెవెన్యూ అధికారి (డిఆర్ఓ), కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏఓ), సెక్షన్ సూపరింటెండెంట్ లకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ నిధులను గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నందికొట్కూరు శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కోరిన మేరకు, తమ ఇంటి పేరు కలిగిన కొణిదెల గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు వెంటనే స్పందించారు. స్వయంగా తన వ్యక్తిగత నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి, అందుకు అనుగుణంగా నిధులు విడుదల చేశారు," అని పేర్కొన్నారు. అలాగే గ్రామానికి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. గ్రామస్తుల అభ్యర్థనల ప్రకారం, ప్రస్తుతం గ్రామంలో ఉన్న 20%ఖూ% మరియు 60%ఖూ% ఓహెచ్ఆర్ (ఓవర్ హెడ్ రెజర్వాయిర్) ట్యాంకులు చాలా పాతవిగా ఉండటం, వాటి నిర్వహణ కష్టంగా మారటం వల్ల నీటి సమస్యలు తలెత్తుతున్నాయని నివేదికలు అందినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, సింగిల్ విలేజ్ స్కీమ్ క్రింద 90%ఖూ% సామర్థ్యం గల ఓహెచ్ఆర్ ట్యాంకు ఏర్పాటు చేయడమే కాకుండా, గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు రూపొందించబడ్డాయని కలెక్టర్ వివరించారు. ఇలాంటి అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాలను కాపాడుతూ, ఎలాంటి ఆటంకాలు లేకుండా నాలుగు నెలలలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇదే సందర్భంగా ఆమె ఇటీవల ఉమ్మడి కర్నూలు జిల్లా పూడిచెర్ల గ్రామంలో ఫారంపాండ్స్ నిర్మాణ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న తరువాత, నందికొట్కూరు ఎమ్మెల్యే వినతిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి తన సామాజిక బాధ్యతను చాటుతూ తన పుట్టిన ఇంటి పేరుతో ఉన్న గ్రామం అభివృద్ధికి ముందుకొచ్చారని, ఇది ఒక ప్రేరణాత్మక చర్యగా నిలిచే అవకాశముందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. డిఆర్ఓ రాము నాయక్, ఏఓ రవికుమార్, సెక్షన్ సూపర్డెంట్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా దేశీయోత్పత్తిని వచ్చే ఏడాదికి 50.711 కోట్లకు పెంచేలా బ్యాంకర్లు సహకరించండి










జిల్లాలో పశు సంపదను అభివృద్ధి చేసేలా

ఋణాలు మంజూరు చేయండి

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక

ప్రోత్సాహం ఇవ్వాలి

కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు అందించండి

పిఎం సూర్య ఘర్ పథకం పై పెద్దఎత్తున

అవగాహన కల్పించండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి జూన్, 10 (అఖండ భూమి) :** జిల్లా దేశీయోత్పత్తి 2024-25 కు రూ.43,630 కోట్ల మేరకు సాధించడం జరిగిందని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 కు రూ.50,711 కోట్ల మేరకు పెంచేలా బ్యాంకర్లు సహాయ సహకారాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పై జిల్లా కమ్యూలేటివ్ కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, ఎల్డిఎం రవీంద్ర కుమార్, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ సుధాకర్, జిల్లా నైపుణ్య శిక్షణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, ఆర్బీఐ ప్రతినిధి రామకృష్ణ, లీడ్ బ్యాంకు రీజినల్ అధికారి పి.నరసింహా రావు, నాబార్డు డిడిఎం అన్ని బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి స్థూల దేశీయోత్పత్తిని పెంచడానికి రానున్న ఐదు సంవత్సరాల్లో చేయాల్సిన ప్రణాళికలు రూపొందించడంతో పాటు 2047 నాటికి ప్రతి సంవత్సరం 15 శాతం పెంచడం ద్వారా స్వర్ణాంధ్ర సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా దేశీయోత్పత్తిని 2024-25 కు రూ.43,630 కోట్ల మేరకు సాధించడం జరిగిందని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 కు రూ.50,711 కోట్ల మేరకు పెంచేలా బ్యాంకర్లు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కువ శాతం తలసరి ఆదాయం ఉన్న మహానంది మండలం ఉందని అన్ని మండలాలు కూడా తలసరి ఆదాయం పెంచేలా కూడా తోడ్పాటును ఇవ్వాలన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పశు సంపదను పెద్ద ఎత్తున పెంచడానికి ఒక పశువు ఉన్న వారికి రెండవది, రెండు ఉన్న వారికి మూడవది, మూడు పశువులు ఉన్న వారికి నాలుగు కొనుగోలు చేసేలా బ్యాంకర్లు చేయూత ఇవ్వడం ద్వారా జిల్లాలో పశుసంపద పెరిగే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పెద్ద ఎత్తున ఋణాలు మంజూరు చేయడం ద్వారా జిల్లా పారిశ్రామికపరంగా పురోగతి సాధించే అవకాశం ఉంటుందన్నారు. కౌలు రైతులకు పెద్దఎత్తున సిసిఆర్సి కార్డులు మంజూరు చేయడం ద్వారా వారికి ఋణ సదుపాయం ఇవ్వడంతో పాటు ఆర్థిక సహాయం అందజేసి అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎం సూర్య ఘర్, పిఎం విశ్వకర్మ పథకాలకు బ్యాంకర్లు తప్పనిసరిగా చేయూతను అందజేయాలన్నారు. పిఎం సూర్య ఘర్ ఏర్పాటు చేసుకోవడానికి గాను బ్యాంకర్లు కూడా ఋణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో ఇప్పటి వరకు 485 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో వంద శాతం పిఎం సూర్య ఘర్ సోలార్ ఫలకాలు ఏర్పాటు చేయడానికి పాండురంగాపురం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందుకు సదురు మండలానికి కేంద్ర ప్రభుత్వం నుండి కూడా కోటి రూపాయలు తోడ్పాటు అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పిఎం విశ్వకర్మకు సంబంధించి సంబంధిత విభాగాల్లో అర్హత ఉన్న వారికి ఋణాలు మంజూరు చేయాలన్నారు. మహానంది మండలంలో సుగంధ అరటి పండ్లు ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారని, అదే విధంగా ఇతర దేశాలకు ఎగుమతి చేసేలా నాబార్డుకు సాకారం అందజేయాలన్నారు. నల్లమల నన్నారి వేర్ల ద్వారా షర్బత్ ను చెంచు వారు శిక్షణ తీసుకొని ఉపాధి పొందుతున్నారని వారికి అవసరమైన చేయూతను ఇవ్వాలన్నారు. అనంతరం 2025-26కు సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్లాన్ ను బ్యాంకర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559